
# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి : కలెక్టర్

**పెద్దేముల్, నవంబర్ 8 ప్రభాతవార్త** ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందరి ్శంచారు. ఓపి రూం, ల్యాబ్‌ను పరిశీలించి కలెక్టర్ మాట్లాడుతూ ఎంతమంది వైద్యులు ఉనా ్నరని అడిగారు. ప్రతి రోజు ఆసుపత్రికి ఎంత మంది పేషెంట్లు వస్తారని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోచ ఇప్పటి వరకు ఎన్ని ప్రసవాల కేసులు నమోదు చేశారని, సంభందిత రిజిస్త్రర్‌లను పరిశీలించారు. ఓపి, ల్యాబ్‌ను పరిశీలించారు. అదేవిధంగా ఆసుపత్రిలో రన్నింగ్ వాటర్ ఉందా, లైట్స్, ఫ్యాన్స్ సరిపోను ఫర్నిచర్ ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సమయపాలన పాటించాలని సూచించారు. ఏవైనా చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్‌తో పాటు జిల్లా ఎంపీడీఓ జర్నప్ప, వైద్య సిబ్బంఒది, సంభందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## మహిళల పట్ల గౌరవంగా మెలగాలి



మాట్లాడుతున్న డిసిపి సీతారం

**మేడ్చల్, నవంబర్ 8. ప్రభాతవార్త :** ట్రాఫిక్ నియామాలను పాటించి వాహనాలను నడిపించాలని, మహిళల రక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని నార్కోటిక్స్ డిసిపి సీతారాం అన్నారు. మేడ్చల్ మండలంలోని కండ్లకోయలో గల సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో పోలీసులు ట్రాఫిక్ రూల్స్ అండ్ ఉమెన్ సేఫ్టీ పై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మా ట్లాడుతూ మహిళల పట్ల ప్రతి ఒక్కరు గౌరవ ప్రదంగా ఉండి, వారిని గౌరవించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు పాటుపడాలని తెలిపారు. నార్కోటిక్స్ ఎసిపి హరిచంద్రారెడ్డి, సుబ్బరామిరెడ్డి, అడిషనల్ డిసిపి పురుషోత్తం, మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్‌రెడ్డి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




ధారూర్ పీహెచ్‌సీలో తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**ధారూరు, నవంబర్ 8, ప్రభాతవార్త :** విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారు లను హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని నాగసమందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ధారూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఒపి, ల్యాబ్ ల గదులను పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది రోగులు వస్తారని సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాల కేసులు నమోదు చేశారని సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. అదే విధంగా పీహెచ్‌సీలలో నీళ్లు, లైట్, ఫ్యాన్‌లు సరిపోను ఫర్నిచర్ ఉన్నాయా లేదా అని సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. వైద్యులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆస్పత్రిలో ఏమైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా కలెక్టర్ తనిఖీ వచ్చినప్పుడు ధారూర్ పిహెచ్‌సీలో మాత్రం ఏ ఒక్క డాక్టర్ లేకపోవడం గమనార్హం. ఆయనతోపాటు వికారాబాద్ జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి (మండల ప్రత్యేక అధికారి) మల్లేశం, తహసీల్దార్ సాజిదా బేగం, మండల అభివృద్ధి అధికారి నర్సింహులు, మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రీతం, సూపర్‌వైజర్ జంగయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అక్రమ ఓఆర్‌సిలపై ఈడికి ఫిర్యాదులు


**మాడ్గుల, నవంబర్ 8, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం ఆర్డిఓగా గతంలో విధులు నిర్వహించిన వెంకటాచారిపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌లో ఆర్కపల్లి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వార్త దినపత్రికలో వచ్చిన కథనంపై స్పందించిన స్థానికులు వెంకట చారి జారీ చేసిన అక్రమ ఓఆర్‌సిపై పలు ఆరోపణలు చేస్తూ ఈడికి ఫిర్యాదు చేశారు. రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం ఆర్కపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 88, 241, 242, 283 సర్వే నెంబర్లలోని 33 ఎకరాల 20 గుంటల దేవాదాయా శాఖ పరిధిలోని భూమికి ఆర్డీవో వెంకటాచారీ ఓఆర్సీ నెంబర్ బి/2200/2020, 15జులై 2022న జారీ చేశారు. ఈ భూమి మొత్తం ఆంజనేయస్వామి దేవాలయం పరిధిలోనే ఉంది. ఈ దేవాలయంలో సేవలు చేసే పూజరులకు జీవోనాసా ధికోసం మాత్రమే భూమిని ఉపయోగించుకోవాలి. కానీ ఆ భూమిపై ఏలాం టి హక్కులగానీ ఆ పూజరికి ఉండవు. ఎందుకంటే ఎప్పుడో సుమారు 45 యేండ్ల కిందటే ఆ గ్రామాన్ని వదిలేసిన పూజరి వారసులు వచ్చి ఆ భూమి తమదేనని దర్జాగా విక్రయించారు. అయితే భూ రికార్డు ప్రకారం పట్టాదా రుడి కాలంలో ఆంజనేయస్వామి దేవాలయంగా కాస్తుకాలంలో అప్పటి పూజరి పేరు నమోదైయింది. అదే క్రమంగా రికార్డుల్లో పూజరి పేరుతో కాస్తుకాలంలో వస్తున్నప్పటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోచ్చిన ధరణి భూ చట్టం ప్రకారం యాజమానికే సర్వ హక్కులు కల్పించింది. కానీ రెవె న్యూ అధికారులు గత ప్రభుత్వం తీసు కోచ్చిన భూ హక్కు చట్టాలను కాల రాసే విధంగా ఓఆర్సీలు జారీ చేశారు. ఏ లెక్కన చూసిన పూజరికి ఈ దేవాదా య భూములపై ఏలాంటి హక్కులు లేవు. ఎందుకంటే ఆంజనేయస్వామి దేవాలయం శిథిలమై యేండ్లు గడుస్తున్నప్పటికే ఆ పూజరి సేవలు మానే శాడు. ఆ తర్వాత స్థానికులం కలిసి గుడిని పునర్నిర్మాణం చేసుకోని పూజ లు చేయడం ప్రారంభించాము. నిత్యం జరిగే పూజ కార్యక్రమాల నిర్వహణకు ఇబ్బంది అవుతుందని అప్పటి దేవాదాయ శాఖ అధికారులు ఈ భూమని కౌలు కోసం వేలం వేయడం జరిగింది. అందులో భా గంగానే స్థానికులం దేవాదాయ భూముల నుంచి వచ్చే కౌలు ఆదాయంతో నిత్యం పూజలు చేయడం ఆనవాయితీగా మారింది. ఇలాంటి సందర్భాలను గమనించకుండా అప్పటి రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటాచారి ఏకపక్ష నిర్ణయం ఫిర్యాదులు పేర్కొన్నారు. దీంతో స్థానికులు ఆ దేవాదాయ భూమిని కాపాడుకోవాలని విశ్వప్రయత్నలు చేస్తున్నమని తెలిపారు. మండలంలోని పలు దేవాదా యాభూముల పరిస్థితి కూడా అదేవిధంగా ఉంద న్నారు.

ఈ భూములను కాపాడాల్సి న రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తిపడి రియల్ వ్యాపారులకు అప్పగించేందుకు ఓఆర్ సిఇస్తున్నారు. ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని మాడ్గుల మండలంలోని దేవాదాయా, వక్ఫ్ భూములకు వందల సంఖ్యలో ఎన్వోసీలు, ఓఆర్సీలు ఇచ్చి రియల్ వ్యాపారులకు అండగా నిలబడిన వైనం ఉంది. రికార్డులకు విరుద్దం గా రెవెన్యూ డివిజన్ అధికారులు వ్యవహారించడంతో ఆ భూములను కాపా డుకోవాడానికి స్థానిక ప్రజలు కోర్టులు, ట్రిబ్యూనల్ చూట్టు కాళ్లకు చెప్పులు అరిగేలా తిరుగుతున్నామన్నారు. అయినప్పటికి రెవెన్యూ అధికారులు రికార్డుల ఆధారంగా వాధించడం పక్కకు పెట్టి కేవలం రియల్ వ్యా పారి ప్రయోజనాల కోసమే సమాధానాలు చేప్పడం సిగ్గు చేటు. మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని దేవాదాయా భూములకు గత ఆర్డీవో ఓఆర్సీ ఇచ్చారు. ఈ భూమిపై స్థానిక ప్రజలు ట్రిబ్యూనల్ కోర్టును ఆశ్రయించినట్టు ఈడీకి తెలిపారు. గతంలో ఇబ్రహీంపట్నం కందు కూరు ఆర్డీవోగా పనిచేసిన వెంకటాచారిపై ఈడి విచారణ చేపడుతుంది. దీంతో ఆయనపై ఫిర్యా దులు రావడంతో చర్యలు తీవ్రమైతాయని మండలంలో చర్చ జరుగుతుంది.



ఈడికి ఫిర్యాదు చేసిన లెటర్

**వార్త కథనంపై స్పందన**



రాజేందర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పట్నం మహేందర్‌రెడ్డి

## రాజేందర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం

### ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి

**చేవెళ్ళ, నవంబర్ 8, ప్రభాతవార్త** స్వర్గీయ పట్నం రాజేందర్‌రెడ్డి సేవలు చీరస్మరణీయమని, అయన ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. స్వర్గీయ రాజేందర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆయన విగ్రహనికి పూల మాలలు వెసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి మాట్టాడుతూ చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. తమకు రాజకీయంగా చేవెళ్ల ప్రాంత ప్రజలు ఎంతో అండగా ఉన్నారని, వారికి ఎల్లప్పుదు సేవలు చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి, షాబాద్ మాజీ జడ్‌పిటిసి అవినాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అత్వెల్లిలో ఘనంగా ఛత్ పూజ



అత్వెల్లిలో నిర్వహించిన చట్ పూజలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

**మేడ్చల్, నవంబర్ 8. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని అత్వెల్లి గ్రామ శివాలయం వద్ద శుక్రవారం ఉదయం ఉత్తర భారతీయులు నిర్వహించిన చట్ పూజలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సమాజ హితం కోరుతూ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఉత్తర భారతీయులు భక్తి శ్రద్దలతో ఈ పండుగను విశేషంగా జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారెడ్డి నందారెడ్డి, శామీర్‌పేట మాజీ ఎంపిపి చంద్ర శేఖర్ యాదవ్, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేలో పొరపాట్లు చేయొద్దు

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

### హాజీపల్లిలో ఆకస్మిక తనిఖీ



హాజీపల్లి గ్రామంలో పర్యటిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 08) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో సిబ్బంది ఎలాంటి పొరపాట్లు చేయకూడదని, సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలం హాజీపల్లి గ్రామంలో సమగ్ర సర్వే కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. స్థానిక అధికారులు తహసీల్దార్ పార్థసారధి, ఎంపీడీవో బన్సీలాల్, ఎంఈవో మనోహర్, ఎంపీవో జయంత్ రెడ్డి, ఏపీఎం నగేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మంగళి రాధ, గ్రామ మాజీ వార్డు సభ్యుడు విష్ణు, శేరిబాయి రవీందర్ ఇళ్ల వద్దకు వెళ్లి ఆరా తీశారు. నిర్ణీత సమయంలో సర్వేను పూర్తిచేయాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకూడదని అన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది చేపడుతున్న సర్వే ప్రశ్నావళిని పరిశీలించారు. కొన్ని కోడ్స్ నమోదు చేయకపోవడం పట్ల సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి సంబంధించిన విషయాలను స్థానిక మాజీ ఉప సర్పంచ్ సింగారం సుదర్శన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో పర్యటించారు.

## శంషాబాద్‌లో మరో దేవాలయంపై దాడి

### నిందితుడికి దేహశుద్ధి.. పోలీసులకు అప్పగింత

**శంషాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త** శంషాబాద్ పట్టణంలోని మరో దేవాలయంపై శుక్రవారం దాడి జరిగింది. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పక్కన సిద్ధాంతి బస్తి సమీపంలో ఉన్న కట్ట మైసమ్మ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన త్రిశూలాన్ని ఓ దుండగుడు ధ్వంసం చేశాడు. ఇది గమనించిన స్థానికులు అతడి పట్టుకుని దేహశుద్ధి చేశారు. శంషాబాద్ పట్టణంలోని ఎయిర్ పోర్ట్ కాలనీలో మూడు రోజుల క్రితం హనుమాన్ దేవాలయం వద్ద ఉన్న నవగ్రహ విగ్రహాలను దుండగులు ధ్వంసం చేసిన సంఘటన మరువకముందే శుక్రవారం మరో ఘటన జరిగింది. దీనితో స్థానికంగా ఉద్రిక్తత నెలకొని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మంగళవారం జరిగిన సంఘటన స్థలాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం సాయంత్రం పరిశీలించడానికి వస్తున్న సమయంలోనే ఈ సంఘటన జరగడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై శంషాబాద్ పట్టణంలోని సిద్ధాంతి వద్ద ఉన్న కట్ట మైసమ్మ దేవాలయం ముందు త్రిశూలాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఓ దుండగుడు దాన్ని తొలగించి ధ్వంసం చేయడానికి ప్రయత్నించాడు. ఆలయ పరిసరాల్లో ఉన్నవారు వెంటనే దానిని గమనించి ఆ యువకుడిని పట్టుకుని దేహ శుద్ధి చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంఘటన పట్ల విశ్వహిందూ పరిషత్ నాయకులు వివేకానంద గుప్తా. శ్యాం సుందర్. ఈదుల నరసింహ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఏ దేవాలయంలో దాడి జరిగిన ప్రభుత్వం మతిస్థిమితం లేని వారిపై. మానసిక వికలాంగులపై నేపంవేసి పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.



యువకుడిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన స్థానికులు

# వైద్య సేవలపై ప్రజలకు విశ్వాసం కల్పించాలి

### రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి

### ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్యను పెంచాలి



వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 8) :** సర్కారు దవాఖానాల్లో పేద ప్రజలు వైద్యం కోసం ఎంతో నమ్మకంతో వస్తారని, వారికి నాణ్యమైన వైద్యాన్ని అందించి ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా వైద్య సేవల పట్ల మంచి విశ్వాసం కల్పించేలా మర్యాదగా కూడా వ్యవహరించాలంటూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్థానిక ఆర్డీవో ఎన్.ఆర్.సరిత, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్ పార్థసారధి, మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న, ప్రత్యేకాధికారి రామారావు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను, పార్కింగ్ స్థలాన్ని చూసి అసంతృప్తి వ్యక్తంచేశారు. పరిశుద్ధ్యం సరిగ్గా లేదని, పారిశుద్ధ్యం విషయంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్నతో మాట్లాడి వీలైనంత వరకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ఆసుపత్రిలోని రోగుల వార్డులను పరిశీలించారు. ఆసుపత్రి మంచాలపై బెడ్ షీట్లు పరిశుభ్రంగా లేకపోవడం ఆసుపత్రిలో పారిశుద్ధ్యం లోపించడం పట్ల సిబ్బందిని మందలించారు. వైద్యం కోసం నిరుపేదలు ఎంతో విశ్వాసంతో ఇక్కడికి వస్తారని వారి పట్ల మర్యాదగా వ్యవహరించి సేవల పట్ల పూర్తి నమ్మకాన్ని కలిగించాలని కలెక్టర్ నారాయణరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. నిధులకు కొరత ఉంటే ఆలోచించకూడదని, ప్రభుత్వం వాటిని సమకూర్చుతుందని, అన్ని విధాల పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని సూచించారు. ఆసుపత్రిలో నెలకు 300 ప్రసూతీలు జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రిలో ఒక గైనకాలజిస్టు వందల ప్రసూతీలు చేసినప్పుడు, ప్రభుత్వ ఆసుపత్రిలో ముగ్గురు గైనకాలజిస్టులు ఉంటే ఎందుకు ఈ సంఖ్య పెరగడం లేదని సిబ్బందిని ప్రశ్నించారు. ప్రభుత్వ వేళల్లో వైద్య సిబ్బంది తమ ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య సేవలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ప్రభుత్వ వైద్యం కోసం వచ్చే వారిని తమ ప్రైవేటు ఆసుపత్రులకు తరలించినట్లు రుజువైతే ఉద్యోగాలు వదులుకోవాల్సిందేనని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని, వీలైతే వారానికి ఒకసారి ఆర్డీవో వచ్చి వైద్య సేవలను పరిశీలించాలని ఆదేశించారు. వచ్చే నెలలో కూడా ఈ ఆసుపత్రిని తాను స్వయంగా వచ్చి పరిశీలిస్తానని, అప్పటి వరకు సేవల్లో మార్పు రావాలని సూచించారు. అదేవిధంగా ఆసుపత్రి ప్రాంగణం కూడా పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరతను ఆసుపత్రి కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించేలా చూస్తానని అన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ గురించి ఆసుపత్రిలో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యం కోసం వచ్చే వారిని బయట ఆసుపత్రులకు రెఫర్ చేయకూడదని ఆదేశించారు. ఆసుపత్రి సమస్యల గురించి జర్నలిస్టులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి సంబంధించిన పలు విషయాలను జర్నలిస్టులు కూడా వారి దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా ఆసుపత్రిలో రిజిస్టర్‌ను కలెక్టర్ పరిశీలించారు. అలాగే సిబ్బంది గదులు, డయాలసిస్, డెలివరీ విభాగాలను పరిశీలించారు.

## వైద్య అధికారులు సమయ పాలన పాటించాలి

### డీఎంహెచ్‌ఓ వెంకటరమణ



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ వెంకటరమణ

**వికారాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త:** పీహెచ్‌సీ లలోని వైద్య అధికారులు సమయ పాలన పాటించి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగించేలా చికిత్స అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్‌ఓలు, జిల్లా పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని రకాల జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో పి. హెచ్.సి వైద్యాధికారుల పనితీరు ఆధారంగానే జిల్లా వైద్యశాఖ ప్రగతి ఆధారపడి ఉంటుందని అన్నారు. వైద్యాధికారులందరూ ఖచ్చితంగా సమయపాలన పాటించి విధులకు హాజరు కావాలని తెలిపారు. అమలులో ఉన్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ముఖ్యంగా వ్యాధి నిరోధక టీకాలు, మాత శిశు సంరక్షణ సేవలు, కీటక జనిత వ్యాధులైన డెంగ్యూ, మలేరియా నివారణ నియంత్రణ చర్యలు, కుష్టు మలేరియా, హెచ్ఐవి వంటి అంటువ్యాధుల నివారణ, నియంత్రణ నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. మధుమేహము, రక్తపోటు, క్యాన్సర్ వంటి వ్యాధుల నివారణ కొరకు నిరంతరం స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగించాలని అన్నారు. పొగాకు ఉత్పత్తులైన బీడీ, సిగరెట్టు, గుట్కా, కైనీ, జరద వంటి వాటిని వినియోగించకుండా వాటి వలన కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గర్భవతులకు అన్ని రకాల వైద్య సౌకర్యాలు, సేవలు అందే విధంగా చూడాలని అన్నారు. ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించాలని, సాదరణ ప్రసవాలు జరిగే విధంగా చూడాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే సిజేరియన్ ఆపరేషన్ లను చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాసారం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలైన త్రాగునీటి వసతి, రోగులు వేచియుండు గదిలో కుర్చీలు ఉండే విధంగా చూడాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్లాబ్ లీకేజీలు, డ్రైనేజీ సమస్యలు, కనీస వసతులకు ఏర్పాటు కొరకు త్వరలో నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఓ లు డాక్టర్ జీవరాజ్, డాక్టర్ రవీంద్ర యాదవ్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ నేహా, డాక్టర్ నిరోషా, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగమల్లేశ్వరరావు, ఆఫీస్ సూపరిండెంట్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# క్లోరల్ హైడ్రేట్ కెమికల్ పట్టివేత

### జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి




నిందితుడు వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న క్లోరల్ హైడ్రేట్ కెమికల్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే 20 కేజీల క్లోరల్ హైడ్రేట్ కెమికల్‌ను జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు, కోడంగల్ పోలీసులు తనిఖీల్లో పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు శువ్రారం జిల్లా టాస్క్ ఫోర్స్, కొండంగల్ పోలీస్ అధికారులు కొడంగల్ చౌరస్తాలో వాహనాల తనిఖీ చేస్తున్నా సమయంలో ఒక స్విఫ్ట్ కార్ అపకుండా వెళ్ళిపోతుండటాన్ని గమనించారు. పోలీస్ అధికారులు ఆ వాహనాన్ని నిలిపి వాహన డ్రైవర్‌ను విచారించారు. దీంతో అసలు విషయం బయటపడింది. జిల్లాలోని బషీరాబాద్ మండలం బషీరాబాద్ గ్రామానికి చెందిన అంబరపేట శ్రీకాంత్ గౌడ్ ఈ కెమికల్‌ను గుట్టు చప్పుడు కాకుండా సరఫరా చేసి విక్రయిస్తున్నాడు. కోడంగ్ వైపు వస్తుండగా వాహన తనిఖీలు చేయగా అతని కారులో కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే క్లోరల్ హైడ్రేట్ 10 కేజీ లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నిందితుడిని విచారించగ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో కల్తీ కల్లు తయారుచేసి విక్రయించడం జరుగుతుందని నింధితుడు తెలిపారు. ఇట్టి కెమికల్ కర్ణాటక రాష్ట్రం చించోలికి చెందిన మేఘనాథ్ గౌడ్, బషీరాబాద్ మండలం వాస్తవ్యుడు అయిన నగేష్ గౌడ్ దగ్గర కొనుగోలు చేసినట్లు నింధితుడు పేర్కొన్నాడు. మేఘనాథ్ గౌడ్‌ను అదుపులోకి తీసుకోని విచారించగా అతను చితపూర్‌కు చెందిన ఉష్ణయ్యగౌడ్ వద్ద నుంచి కిమికల్ ను కొనడం కొనుగోలు చేసినట్లు తెలిపారు. మేఘనాధ్ గౌడ్ వద్ద నుంచి 5 కేజీలు, ఉష్ణయ్య గౌడ్ వద్ద నుంచి 5 కేజీలు క్లోరల్ హైడ్రేట్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. సుమారు 60 వేలు విలువగల 20 కేజీల క్లోరల్ హైడ్రేట్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఇట్టి కేసులోని నిందితులపైన కొడంగల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎవరైనా ఇట్టి కెమికల్ ను ఉపయోగించి కల్తీ కల్లు తయారు చేసిన, గంజాయి లాంటి మత్తు పదార్థాల వ్యాపారం చేసిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల వ్యాపారాలు, కల్తీ వ్యాపారాలు, అక్రమ రవాణాలు, అసాంఘిక కార్యకలాపాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, టాస్క్ ఫోర్స్ అధికారులతో జిల్లా వ్యాప్తంగా నిఘా పెట్టినట్లు పేర్కొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివాలి

### గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 08) :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ సూచించారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల డిగ్రీ, పీజీ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న మౌళిక సదుపాయాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను డిగ్రీ మొదటి సంవత్సరం నుండే పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు.

## హిందూ ధర్మంపై ఇన్ని కుట్రలా..

### హిందూ కార్యకర్త సుబ్బలక్ష్మి

**వికారాబాద్ రూరల్, నవంబర్ 08, ప్రభాతవార్త:** హిందూ ధర్మం కోసం పోరాటం చెసే వారిపై రోజు రోజుకు కుట్రలు అధిక మవుతున్నాయని హిందూ క్రియాశీల కార్యకర్త సుబ్బులక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం అనంతగిరి వచ్చిన ఆమె అనంత పద్మనాభ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అనంతగిరిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం వద్ద జరిగే జాతర ఉత్సవాల్లో హిందువులకు షాపులు ఇవ్వకుండా అన్య మతస్తులకు ఇవ్వడం అరాచకమని ఆరోపించారు. ఆలయ ఈఓ ఉన్నది హిందువుల కోసమా..లేక అన్యమతస్తుల కోస మా అని ప్రశ్నించారు. అన్య మతస్తులకు వ్యాపార సముదాయాలు కేటాయిస్తే ఊరు కునేది లేదని హెచ్చరించారు. ధర్మం కోసం నిస్వార్థంగా పని చేస్తున్న వారిపై హిందు వులే ధాడులు చేయడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివరాజ్ తదితరులు ఉన్నారు.

# ఆహార కల్తీ..రోగాలతో కుస్తీ



**హైదరాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త**

ఇటీవల ఇద్దరు మిత్రులు ఒక రెస్టారెంట్‌కు వెళ్లి చికెన్ కర్రీ, రొట్టెలు ఆర్డర్ చేశారు. కొద్దిపేసటి తర్వాత వెయిటర్ వాటిని తీసుకొచ్చాడు. అది తింటుంటే కుళ్లిన వాసన వచ్చింది. ఇందేంటని అడిగితే స్పందన లేదు. అధికారులకు ఫిర్యాదు చేద్దామంటే ఎవరికి చెప్పాలో అవగాహన బోర్డులు లేవు. తిని రోగాలు తెచ్చుకోవడం కంటే తినకుండా బిల్లు చెల్లించడం బెటర్ అని వచ్చేశారు. ఇది నగర శివారు ప్రాంతాల్లోనే కాదు..రాష్ట్ర రాజధాని గ్రేటర్ హైదరాబాద్‌లో పలు రెస్టారెంట్లలో ఇదే పరిస్థితి కనిపిస్తుంది.ఇక నగర శివారు మున్సిపాలిటీల ప్రాంతాల పరిధిలో తనిఖీలు చేసేవారే కనిపించడంలేదు.అయితే ఆహార నాణ్యతా ప్రమాణాలు పాటించని వ్యాపారులపై జిహెచ్‌ఎంసి ఫుడ్‌సేఫ్టీ విభాగం అధికారులు సోమాజిగూడలోని ఒక రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించారు. ఇందులో పుట్టగొడుగులు, నువ్వుల నూనె, పాల ప్యాకెట్ తదితర ఆహార ప్యాకెట్లు గడువు ముగిసినట్లు తేల్చారు. బిర్యానీ తయారు చేసే ప్రాంతంలో నీరు నిలవడం, ఫ్రిజ్‌లో ఉన్న వస్తువులపై లేబుల్స్ సరిగా లేవని తేల్చారు. వంటగది కిటికీకి అమర్చిన మెష్‌లో పావురం రెట్టలు ఉండి దుర్వాసన వెదజల్లుతున్నట్లు నిర్ధారించారు.నగరంలో, శివారు ప్రాంతాల్లో విషజ్వరాలు విజృంభిస్తు నేపథ్యంలో..నగరంలో చిన్నవి పెద్దవి కలిసి సుమారు 25వేల వరకు హోటళ్లు ఉంటాయి. నగరంలో బిర్యానీ, మాంసాహారం ప్రపంచ వ్యాప్తంగా పేరు గాంచాయి. వేలాదిగా ఉన్న హోటళ్లలో రోజు లక్షలాది మంది భుజిస్తుంటారు. జిహెచ్‌ఎంసి పరిధిలోని 22 మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు వారంలో 5 రోజులపాటైనా హోటళ్లు, మిఠాయి షాపులు, బేకరీలను తనికీలు చేసి ఆహార నాణ్యత పరిశీలించాల్సి ఉంటుంది. కానీ వారు కార్యాలయాల నుంచి కదలడం లేదన్న ఫిర్యాదులున్నాయి. తనిఖీలు లేకపోవడంతో ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో జరిగిన తనిఖీ సమయంలో కుళ్లిన ఆహార పదార్థాలు, లేబుల్ లేని తినుబండారాలు తయారు ప్రదేశాలను గుర్తించి తనిఖీచేపట్టారు. కుళ్లిన ఆహార పదార్థాలతోపాటు తయారు చేసే ప్రదేశం అధ్వాన్నంగా ఉండడం చూసి నివ్వెరపోయారు. మారుతున్న జీవన శైలిలో భాగంగా తినే ఆహారంలో అనేక మార్పులొచ్చాయి. భుజించే ఆహారంలో కల్తీ పెరుగుతుండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

### అడ్డుకునే వారు లేదు..

నగరంలో ఆహార కల్తీ ఆందోళన కలిగిస్తోంది. జిహెచ్‌ఎంసి ఆరోగ్య విభాగం మామూళ్ల మత్తులో మునిగిపోవడంతో చివరకు చిన్నారులు తాగే పాలు, తినే చాక్లెట్ల నుంచి టీ పౌడర్ వరకు కల్తీ అధికమైంది. 10కేజీల టీ పౌడర్‌లో ఒక కేజీ ఐరన్ పొడి కలిపి విక్రయిస్తున్నారని సమాచారం. చాలా హోటళ్లలో కుళ్లిన మాంసం, పాడైన వస్తువులతో వండి వారుస్తున్నారు. తనిఖీలు లేకపోవడంతో లక్షలాది మంది నాణ్యత లేని ఆహారాన్నే తినాల్సి వస్తోంది. బల్దియా పరిధిలో సుమారు 22 మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నా చాలా మంది ప్రధాన కార్యాలయాన్ని వదిలి క్షేత్రస్థాయికి రావడం లేదనే విమర్శలు ఉన్నాయి. చిన్న హోటల్ నుంచి మొదలుకొని రెస్టారెంట్ల వరకు ఆహారం కల్తీ జరుగుతుంది. వంటల్లో నాణ్యమైనా మంచి నూనె వాడడం లేదు. కొన్నిసార్లు వాడిన నూనెను పదేపదే వాడడంతో విష పదార్థాలు తయారవుతున్నాయి. తాజా కూరగాయలతో వంటలు చేయకపోవడం, బిర్యానీల్లో ఆకర్షించేలా రంగులను వాడుతున్నారు. నూడుల్స్ రుచిగా ఉండేలా కొన్ని పదార్థాలు కలుపుతుంటారు. ప్రతి ఆహార పదార్థాల్లో కల్తీ చేసి విక్రయిస్తుంటారు. జాగ్రత్తగా గమనించి కొనుగోలు చేయాలి. క్షేత్రస్థాయిలో నాసిరకం పదార్థాలు విక్రయిస్తున్నా పరిశీలించాల్సిన అధికారులు కానరావడం లేదు. నిబంధనల ప్రకారం ప్రతి వస్తువుపై లేబుల్ ఉంచాలి. తయారీ తేదీ, అందులో కలిపే వస్తువులు, గడువు వివరాలు ఉండాలి. మార్కెట్లలో పలు రకాల అప్పాలు, పచ్చళ్లు, చిప్స్, కారం, బందో, పాపుడాలు, అప్పడాలు, పచ్చళ్లు, చిన్న పిల్లలు తినే ప్యాకెట్లు అనుమతులు లేకుండానే తయారు చేస్తున్నారు. శివారు ప్రాంత జిల్లాల వారీగా ఆహార కల్తీ నిరోధక శాఖలను ఏర్పాట చేశారు. జిల్లాకు ఒక గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌తోపాటు ఫుడ్ సేఫ్టీ అధికారిని నియమించారు. అధికారులు ఆహార భద్రత, పరిరక్షణ, ప్రమాణాలను పర్యవేక్షించాలి. వీరికి సహాయకులుగా జూనియర్ అసిస్టెంట్, ఇద్దరు ఆఫీస్ సబార్డినేటర్లను నియమించారు. అయినా వీరి పర్యవేక్షణ, తనిఖీలు, కేసుల నమోదులు కనిపించడంలేదు.

### వ్యాధులకు మూలం..

నాణ్యతను అసలు పట్టించుకోవడం లేదు. మాంసాహార వంటకాలకు రంగు తెప్పించేందుకు నిషేధిత టర్‌ట్రాజైన్ అనే సింథటిక్ రసాయానాన్ని కలుపుతున్నారు. అలాగే యూరియాతో పాలు తయారు చేస్తున్న వైనం వెలుగులోకి వచ్చాయి. అయినా నగర ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు దీన్ని పరిగణనలోకి తీసుకోలేదు. మిఠాయిల్లోనూ నాణ్యత ఉండడంలేదని గతంలో ఫిర్యాదులు, తనిఖీల్లో వెలుగులోకి వచ్చాయి. నాసిరకం వంట నూనెలు తయారవుతున్నాయి.అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారి వెలుగులోకి వచ్చినా పూర్తిగా నియంత్రించలేకపోతున్నారు. జిహెచ్‌ఎంసి ఉన్నతాధికారులు కనీస సమీక్ష చేయడం లేదు. బయటి ఆహారం తినడంలో చాలా రోగాలు వచ్చే అవకాశముంది. వీలైనంత వరకు తగ్గించుకుంటే మంచిది. ప్రస్తుతం చాలా మంది ఆర్డర్ పెట్టి ఫుడ్ ఇంటికి తెప్పించుకుంటున్నారు. వారు ప్రమాదకరమైన కవర్లలో ప్యాకింగ్ చేస్తున్నారు.మంచి నూనె వాడకపోవడం, వాడినా నూనెనే మళ్లీ వాడడంతో కడుపు నొప్పి వాంతులు, విరేచనాలు, బరువు పెరగడం, అజీర్ణం, బీపీ, మధుమేహం, శరీరంలో రోగనిరోధకశక్తి తగ్గిపోవిడం, కాలేయ సంబంధిత వ్యాధులు వస్తాయి. తర్వాత అది పచ్చకామెర్లకు దారి తీసి క్యాన్సర్ కూడా రావచ్చు. కవర్లలో టీ, కూరలు, బిర్యానీ పార్సిల్ తీసుకుపోతుంటారు. ఇది అత్యంత ప్రమాదకరం. క్యాన్సర్ వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని వైద్యులు,ముందుగా అనారోగ్య సమస్యలు తప్పవని పేర్కొంటున్నారు.

## టీచర్ల యూనియన్ మండల మహాసభలు..

**నిజాంపేట్, నవంబర్ 8, ప్రభాతవార్త**

టిఎస్‌యూటిఎఫ్ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఎస్.పురుషోత్తం అధ్యక్షతన శుక్రవారం మండల మహాసభలు నిర్వహించారు. ఈ సమావేశంలో విఓటిటి ప్రధాన సంపాదకులు పాపన్న గారి మాణిక్‌రెడ్డి మాట్లాడుతూ క్యాష్ లెస్ ట్రీట్‌మెంట్ ఈహెచ్‌ఎస్ కార్డు ద్వారా ఉపాధ్యాయులందరికీ అందించాలని, పెండిగ్ 4 డీఏలను, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేయా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కె.జయసింహారెడ్డి, జెడ్‌పిహెచ్‌ఎస్ కుత్బుల్లాపూర్ జిహెచ్‌ఎం కమల్‌సింగ్, టిఎస్‌యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి గొడుగు శ్రీనివాస్, టిఎస్‌యూటిఎఫ్ మండల కార్యకర్తలందరూ, ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో (2024-25) టిఎస్‌యూటిఎఫ్ కుత్బుల్లాపూర్ మం డల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎస్. అధ్యక్షులుగా పురుషోత్తం, ప్రధాన కార్యదర్శిగా కె.కుమారస్వామి, మహిళా ఉపాధ్య క్షులుగా ఎ.వసంత, ఉపాధ్యక్షులుగా కె.సుధాకర్, కోశాధికరిగా ఎస్.నరసింహులు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా ఎమ్ సంతోష్‌ని ఎన్నుకున్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం : కోలన్ హన్మత్‌రెడ్డి

**నిజాంపేట్, నవంబర్ 8, ప్రభాతవార్త**


సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరంమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రె స్ పార్టీ కార్యలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసు పత్రులో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా యనిధి ద్వారా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ.60,000 సీఎం సహాయనిధి నుండి సిఎం సహా యనిధి నుండి మంజూరు చేయించిన పత్రాలను శుక్రవారం కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోలన్ హన్మత్‌రెడ్డి మంజూరయిన పత్రాలను బాధిత కుటుంలు మల్లంపేట్ దుండిగల్ మున్సిపాలిటీ, 125,129 డివిజన్లకు చెందిన వాసులు యేసుదాస్ దేవిడ్, నర్సింహా, ప్రసాద్, పద్మినిలకు మంజూరి పత్రాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్‌కు మార్, డా.అవిజె జేమ్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేకు శ్రీని వాస్, గడ్డం రాజేందర్‌రెడ్డి, డివిజన్ నాయకులు లాయక్, గణేష్, పెరికె శివ, పండరి, సోమన్నగారి శ్రీధర్‌రెడ్డి, రాధాకృష్ణ, పద్మ రావు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేపై సైబర్ నేరగాళ్ల కన్ను

-డిజిటల్‌గా పత్రాలు పంపాలంటూ మోసగించే యత్నం

-సర్వేపేరుతో ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు,లింకులు పంపే అవకాశం

-ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన



**హైదరాబాద్, నవంబర్ 8,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సమగ్ర కుటుంబ సర్వేపై సైబర్ నేరగాళ్ల కన్ను పడింది. ఆన్‌లైన్‌లో సర్వే, డిజిటల్‌గా కొన్ని పత్రాలు పంపాలంటూ నేరస్థులు మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారు. సర్వేలో భాగంగా కాల్ చేశామని, అడిగిన పత్రాలు ఇవ్వాలంటూ కాల్స్ వస్తున్నట్లు సైబర్‌క్రైమ్ పోలీసులు గుర్తించారు. ఈనేపథ్యంలో కుటుంబ వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఇటీవల మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులకు పరిహారం పేరుతో మోసగించేందుకు ప్రయత్నించారు. హైదరాబాద్‌లోని కొందరికి ఏపీకే(ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ) ఫైళ్లు పంపించారు. ఇప్పుడు కుటుంబ సర్వేను అస్త్రంగా మార్చుకున్నారు. ఈ తరహా మోసాలపై ఇప్పటివరకూ కేసులు నమోదవ్వకున్నా సర్వే పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు ఎట్టి పరిస్థి తుల్లో నమ్మొద్దని పోలీసులు ప్రచారం చేస్తున్నా రు. కుటుంబ సర్వేలో భాగంగా ప్రభుత్వ సిబ్బంది నేరుగా ఇళ్లకు వచ్చి మాత్రమే వివరాలు నమో దు చేసుకుంటారు. ఎలాంటి పత్రాలు తీసుకోరు. పని ఒత్తిడి, వ్యాపారంతో తీరిక లేకుండా ఉండ డం, ఇతర ప్రాంతాల్లో పర్యటనల దృష్ట్యా సర్వే ఎప్పుడు పూర్తవుతుందోనని కొందరు ఎదురు చూస్తుంటారు. ఇలాంటి వారినే సైబర్ ముఠాలు లక్ష్యంగా చేసుకునే అవకాశముంది.

**ఒక వేళ అనుమానాస్పద లింకులపై క్లిక్ చేస్తే ...**

నేరగాళ్లు కుటుంబ సర్వేలో భాగంగా కాల్ చేస్తున్నామని.. ఆధార్, పాన్ తదితర గుర్తింపు పత్రాలు పంపాలని లేక పోతే తాము పంపించే లింకును క్లిక్ చేసి వివరా లు నమోదు చేసుకోవాలని నమ్మిస్తారని పోలీసు లు చెబుతున్నారు. వాట్సాప్‌కు వెబ్‌లింకులు, ఏపీకే ఫైల్ పంపిస్తారని.. గూగుల్ ప్లేస్టోర్, ఐస్టోర్‌లో లేని యాప్‌లనే ఏపీకే ఫైళ్ల ద్వారా పంపి స్తారని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ నిజమేనని నమ్మి వీటి ని క్లిక్ చేస్తే ప్రమా దకర యాప్‌లు డౌన్‌లోడ్ అవుతాయని తెలిపా రు. తద్వారా ఫోన్ పూర్తిగా నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లి ఫొటోలు, బ్యాంకు ఖా తా నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లి మనకు వచ్చే కాల్స్‌ను కూడా నేరస్థులు వినొచ్చన్నారు. బ్యాంకు ఖాతా నుంచి డబ్బు కొట్టేయడం, వ్యక్తిగత ఫోటోలతో బెదిరింపులకు దిగడం వంటివి జరుగుతాయన్నా రు. ఒక వేళ సర్వే పేరుతో వచ్చే అనుమానాస్పద లింకులపై క్లిక్ చేసినా.. మోసపోయినా వెంటనే ఫిర్యాదుచేయాలని సూచిస్తున్నారు.

**సిబ్బంది ఎలాంటి పత్రాలు తీసుకోరు...**

సర్వే సిబ్బంది నేరుగా ఇళ్లకే వచ్చి సమగ్ర వివరాలు నమోదు చేసుకుంటారు. ఆధార్, రేషన్, పాన్ కార్డులతో సహా ఎలాంటి ధ్రువీకరణ డాక్యుమెంట్లనూ తీసుకోరు.ఫొటోలు అడగరు.. కెమెరాతో ఎటువంటి సమాచారాన్ని చిత్రీకరించరు. ఆధార్ అనుసంధానం అంటూ మెషిన్లు తీసుకొచ్చి వేలిముద్రలు సేకరిస్తామంటే అసలు నమ్మొద్దు. ఎవరైనా ఫోన్ చేసి ఆయా వివరాలు అడిగితే మోసమని అలర్ట్ అవ్వాల్సిందే సర్వే పేరుతో వచ్చే అనుమానాస్పద లింకులపై క్లిక్ చేసినా, మోసపోయినా వెంటనే 1930టోల్‌ఫ్రీ నంబరును సంప్రదించి కంప్లైంట్ చేయాలని తెలుపుతున్నారు.

# నార్సింగి ఔటర్‌పై బోల్తాపడ్డ ఇసుకలారీ

### - ట్రాఫిక్‌జాంతో ఇబ్బందులు పడ్డ వాహనదారులు

**నార్సింగి, నవంబర్ 8 ప్రభాతవార్త :** అధిక లోడ్‌తో ఔటర్ రింగ్ రోడ్డుపై వెళ్తున్న ఇసుకలారీ టైర్ పగులడంతో బోల్తాపడింది. దీంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్‌జాం ఏర్పడింది. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. తెలంగాణ పోలీసు అకాడమి నుంచి కోకాపేట్ వైపుకు వెళ్లే ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం తెల్లవారు జామున ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీ టైర్ ఒక్కసారిగా పగిలిపోయింది. దీంతో వేగం అదుపు తప్పిన ఆ లారీ ఔటర్‌పైనే బోల్తాపడింది. ఈ సంఘటనతో ఔటర్‌పై వెళ్తున్న వాహనాలన్నీ ఆగిపోవడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జాం అయ్యింది. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని లారీని ఔటర్ రింగ్ రోడ్డు పైనుంచి క్రేన్‌ల సహయాంతో పక్కకు తొలగించారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించంతో తృటిలో ప్రాణాపాయం నుంచి బయట పడ్డాడు. స్వల్ప గాయాలపాలయ్యాడు. నిత్యం ఔటర్‌పై అధిక లోడ్‌తో లారీలు, డిసిఎంలు దూసుకు పోతున్నా రవాణా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని, ఫలితంగానే ఇలాంటి ప్రమాదాలు తరుచూ జరుగుతున్నాయని స్థానికులు, వాహనదారులు పేర్కొన్నారు. మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే రవాణాశాఖ అధికారులు అధిక లోడ్‌తో వెళ్తున్న వాహనాలను తనిఖీలు చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయడుతున్నారు.

## కొంపల్లిలో భారీగా డ్రగ్స్ స్వాధీనం..



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ ఎన్.కోటిరెడ్డి

**పేట్ బషీరాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త**

పదవ తరగతి ఫెయిల్ అయ్యాడు. జల్సాలకు అలవాటుపడ్డాడు. బేకరీలో పార్ట్‌టైం జాబ్ చేసుకుంటే చాలిచాలని డబ్బులతో విరక్తి చెందాడు. విలాసవంతమైన జీవనం కోసం పక్కదారీ పట్టాడు. ప్రభుత్వ నిషేదిత మాధక ద్రవ్యాలను ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకొని గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు చేపడుతూ చివరకు పోలీసులుకు చిక్కి జైలుమెట్లు ఎక్కిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం మేడ్చల్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి పేట్ బషీనాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. విశ్వసనీయంగా వచ్చిన సమాచారం మేరకు కొంపల్లిలో ఓ యువకుడు ఎండిఎంఎ డ్రగ్‌ను విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం అతడి వద్ద డ్రగ్స్ లభ్యం కావడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు. గుజరాత్‌కు చెందిన గౌలాని ఆషీఫ్ (30) గత కొన్నాళ్ల కిందట నుండి తన కుటుంబ సభ్యులతో కలిసి నగరానికి వలస వచ్చి కొంపల్లిలో ఉంటూ బేకరిలో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కాగా కుటుంబ అవసరాలకు, జల్సాలకు డబ్బులు చాలకపోవడంతో మత్తు పదార్థాల వ్యాపారంలోకి దిగాడు. దీంతో ఎండిఎంఎ డ్రగ్స్‌ను మహారాష్ట్ర, ముంబాయి నుండి దిగుమతి చేసుకొని స్థానికంగా ఆన్‌లైన్ ద్వారా కస్టమర్లతో అమ్మకాలు చేపడుతున్నారు. నిందితుడి వద్ద లభించిన 20 గ్రాముల ఎండీఎంఎ రూ.4లక్షల 40వేల విలువ డ్రగ్స్‌తో పాటు మరో ముగ్గురు కొనుగోలు చేసిన నిందితులను అదుపులోకి తీసుకొని ప్రధాన నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మేడ్చల్ అదనపు డీసీపీ పి.శోభన్‌కుమార్, ఏసీపీ రాములు, పేట్ బషీరాబాద్ సీఐ విజయవర్ధన్, ఎస్ఓటీ సీఐ ఆర్.శ్యామ్ సుందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఫ్లైఓవర్ నిర్మాణం పనులు వేగంతం చేసేందుకు చర్యలు : ఎంపి ఈటెల



కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్, బోర్డు అధ్యక్షులు నంజూన్ దీశ్వర్, సిఈఓ మధుకర్ నాయక్ తదితరులు

**కంటోన్మెంట్,నవంబర్ 8 ప్రభాతవార్త:**

సికింద్రాబాద్ జెబిఎస్ నుంచి శామీర్‌పేట్ వరకు,ప్యారడైజ్ నుంచి కొంపల్లి వరకు చేపట్టనున్న ఫ్లై ఓవర్ నిర్మాణం పనులను వేగవంతం చేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ సూచించారు. శుక్రవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సమావేశంలో పలు అంశాలపై చర్చించి 34 అంశాలపై చర్చించి బోర్డు ఆమోదం తెలిపింది. బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎన్.వి. నంజూన్ దీశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బోర్డు సిఈఓ డి.మధుకర్ నాయక్ నామినేటెడ్ మెంబర్ జె.రామ క్రిష్ణ, డిప్యూటీ సిఈఓ విజయ్ కుమార్ బాలన్ నారాయర్‌లు పాల్గొని పలు ఎజెండాలపై చర్చించి తీర్మాణం చేశారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలకు 60 మీటర్ల వెడల్పును తగ్గించాలని, ఫ్లైఓవర్ నిర్మాణాల్లో నష్టపోయే ఇండ్ల స్థలాల యజమానులకు, షాప్ యజమానులకు వంద శాతం నష్టపరిహారం చెల్లించాలని ఎంపీ ఈటెల రాజేందర్ బోర్డు దృష్టికి తెచ్చారు. రోడ్ల నిర్మాణాలకు నిధులు వెంటనే విడుదల చేయాలని, రైల్వే లైన్ దగ్గర జంక్షన్ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటిని వెంటనే మరమ్మత్తు చేపట్టాలన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాల వల్ల రూ.330 కోట్ల విలువ చేసే రక్షణ శాఖ కంటోన్మెంట్ భూములను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని, దానికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వబోతుంది. ఆ డబ్బును కేంద్ర ప్రభుత్వ ఖాతాలో జమ చేయకుండా కాలయాపన చేయకూడదన్నారు. కంటోన్మెంట్‌లో జమ చేస్తే అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతాయన్నారు. కంటోన్మెంట్‌లో మంచినీటి సమస్య పరిష్కారానికి ఈ నెల 13వ తేదీన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తెలిపారు. మంచినీటి సమస్యపై ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ నెల 12వ తేదీలోపు ఆయా బస్తీలు, కాలనీల వాసులు ఫిర్యాదు చేయాలన్నారు. కంటోన్మెంట్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి 40 కోట్లు రావాల్సి ఉందన్నారు.

## మందుపార్టీలకు అనుమతి తప్పనిసరి

### -ఫంక్షన్‌హాల్స్,ఫాంహౌజ్‌లకు ఎక్సైజ్‌శాఖ హెచ్చరిక

**హైదరాబాద్, నవంబర్ 11,ప్రభాతవార్త:** కోట్ల ఖర్చు చేసి ఫామ్ హౌస్‌లు, కన్వెషన్లు, బంకెట్ హాల్స్, క్లబ్‌ల నిర్మాణాలు చేపడుతారు. రూ. లక్షలు ఖర్చు చేసి విందులు వినోదాలు చేసుకుంటారు. చేసుకుంటున్న ఫంక్షన్లకు బంధువులు సన్నిహితులను పిలుచుకుంటారు. వచ్చిన వారందారికి కడుపునిండా భోజనాలు, సుక్కా, ముక్కాలు ఏర్పాటు చేస్తారు.ఫంక్షన్స్ హాల్స్ నుంచి డేకరేషన్ వరకు ఎంతో ఖర్చులు పెడుతారు కాని.. ఫంక్షన్లలో మద్యం వినియోగానికి ఎక్సైజ్‌శాఖ నుంచి మాత్రం అనుమతులు తీసుకోకుండా తనిఖీల్లో పట్టుబడుతూ పరువు మర్యాదాలకు భంగం వాటిల్లే పనులు చేస్తున్నారు. నిర్వహకులకు తెలియక పోయిన కనీసం ఫంక్షన్ హాల్ నిర్వాహకులు కూడ పప్పులో కాలేస్తూ ఎక్సైజ్ శాఖ వేసే జరిమానాలకు నోటీసులు అందుకుంటున్నారు. హైదారాబాద్ రంగారెడ్డిల్లోని శివారు ప్రాంతాల్లో వందల కొద్ది బంకెట్ హల్స్, కన్వేషన్లు, క్లబ్ హౌజులు, ఫామ్ హౌస్ లు, ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. వీటిల్లో నిత్యం ఏదో పార్టీ జరుగుతుంది. మద్యం పార్టీ జరుగుతున్నప్పుడు ఎక్సైజ్‌శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని అధికారులు ఎన్నిమార్లు చెప్పిన అందరు పెడ చేవిన పెడుతున్నారు. ఈనేపథ్యంలో ఫామ్ హౌస్ లు ఫంక్షన్ హాల్స్ , క్లబ్ హౌజులు, కన్వేషన్లు, రీసార్ట్స్‌లల్లో మద్యం పార్టీ నిర్వహించాలని అనుంటే ఎక్సైజ్ నుంచి తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. లేని పక్షంలో ఫంక్షన్ హాల్ నిర్వాహకులపై కేసులు నమోదు చేయడం, జరిమానాలు విధించడంతో పాటు ఫంక్షన్ హాల్స్‌ను బ్లాక్ లిస్టులో పెడుతామని హెచ్చరిస్తున్నారు.

# 18ఏళ్లు నిండితే ఓటరుగా నమోదు చేసుకోవాలి



వివిధ పార్టీల సమావేశంలో మాట్లాడుతున్న అబ్జర్వర్ అహ్మద్ నదీమ్ తదితరులు

-ఓటరు జాబితాలో సవరణలకు ఈనెల 28వరకు అవకాశం

-నేడు,రేపు అన్ని బూత్‌లలో ప్రత్యేక క్యాంపెయిన్

-తప్పులు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలి

-హైదరాబాద్ -రంగారెడ్డి జిల్లా రోల్ ఆబ్జర్వర్ అహ్మద్ నదీమ్

**హైదరాబాద్ నవంబర్ 8 ప్రభాతవార్త:** తప్పులేని ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని హైదరాబాద్ -రంగారెడ్డి జిల్లాల ఓటరు జాబితా పరిశీలకులు,రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీం అన్నారు.ఈమేరకు శుక్రవారం సాయత్రం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో ఓటరు జాబితా తయారు పై పలు రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా ప్రధాన భూమిక ఉంటుందన్నారు. ప్రతి సంవత్సరంలాగానే ఈఏడాది సైతం ఓటరు జాబితాలో తప్పుల సవరణ కు అవకాశం కల్పించారన్నారు. ఆజాబితాలో క్లెయిమ్ అండ్ అబ్జెక్షన్ అక్టోబర్ 29నుండి నవంబర్ 28 వరకు అవకాశం ఉందన్నారు. అలాగే 9.10 తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్ ఉంటుందన్నారు. డిసెంబర్24 న క్లెయిమ్ అండ్ అబ్జెక్షన్ పరిష్కారం చేస్తారని తెలిపారు. అలాగే తుది ఓటరు జాబితాను జనవరి6న విడుదల చేస్తారని పేర్కొన్నారు. కావున ఓటరుజాబితాపై అనుమానాలు, అపోహలు లేకుండా పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. శని,ఆదివారాల్లో జరిగే క్యాంపెయిన్‌లో ఓటరుజాబితాలో తమ పేరుందో లేదో తెలుసుకునేందుకు బూత్ లెవెల్ అధికారి బూత్ వద్ద ఉదయం 10.30 గంటల నుండి. సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. ఈవిషయంపై ఈఆర్‌వోలు, ఏఆర్‌వోలు క్షేత్రస్థాయిలో ర్యటించి బూత్‌స్థాయి అధికారులపై పర్యవేక్షణ చేయాలన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు కూడా బూత్ స్థాయి ఏజెంట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగేజనవరి 1, 2025 తేది నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవచ్చునని అన్నారు అందుకు కాలేజీ లలో ఓటరు నమోదు కు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అడిషనల్ కమిషనర్ అలివెలు మంగతాయారు కాంగ్రెస్ పార్టీ తరపున నాగర్ కర్నూల్ ఏం పి మల్లు రవి, ఎం ఐ ఎం ఐ పార్టీ తరుపున చార్మినార్ ఎమ్మెల్యే జుల్ఫీకర్ అలి, బి జేపీ పార్టీ తరపున మాజీ మంత్రి .మర్రి శశిధర్ రెడ్డి,ఏడేళ్లి అజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ తరుపున పి రాజేష్ కుమార్, బహుజన పార్టీ తరపున కే నంద కుమార్ ఆమ్ ఆద్మీ పార్టీ తరపున మొహమ్మద్ సోహెల్ సిపిఎం పార్టీ తరపున ఏం శ్రీనివాస్, బి అర్ యస్ పార్టీ తెలుగు దేశం, ఎం ఐ ఎం పార్టీ ప్రతినిధి ఖాజా మొయినుద్దీన్ బి జేపీ పార్టీ ప్రతినిధి కొల్లూరు పవన్ కుమార్ పాల్గొన్నారు.

# 300 మంది పురోహితులతో మృత్యుంజయ యాగం



కార్ఖాన శ్రీ మహంకాలి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమె మ్మెల్యే శ్రీగణేష్ వేద పండితులు తదితరులు

**కంటోన్మెంట్,నవంబర్ 8 ప్రభాతవార్త:**

ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఉండాలని, సిఎం రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉంటూ రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్ఖానలోని శ్రీ మహంకాలి దేవాలయం ప్రాంగణంలో శ్రీ లక్ష్మి గణపతి యాగం, మృత్యుంజయ యాగం, నవ ఛండీ యాగం, శతరుద్ర యాగం వంటి ప్రత్యేక పూజలు వేద మంత్రోచ్చరణలతో పెద్ద ఎత్తున నిర్వహించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ దేవాలయాల్లో పనిచేస్తున్న 300 మంది పురోహితులతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉంటే రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటారని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

## పంజగుట్టలో హోంగార్డు పైకి దూసుకెళ్లిన కారు

**హైదరాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త**

పంజగుట్టలో కారు బీభత్సం సృష్టించింది. హోంగార్డు పైకి కారు దూసుకెళ్లింది. పంజాగుట్ట నాగార్జున సర్కిల్ లో నాలుగు రోజుల క్రితం ఓ కారు డ్రైవర్ చేసిన బీభత్సం తాజాగా వెలుగులోకి వచ్చింది. నాగార్జున సర్కిల్ వద్ద వాహనాల బ్లాక్ ఫిల్మ్ చెకింగ్ జరుగుతోంది. ఇందులో భాగంగా హోంగార్డు రమేశ్ ఓ కారును ఆపేందుకు ప్రయత్నించాడు. అయితే డ్రైవర్ సయ్యద్ నజీర్ కారు ఆపకుండా ముందుకెళ్లబోయాడు. దీంతో రమేశ్ కారుకు అడ్డుగా వచ్చి ఆపబోయాడు. డ్రైవర్ మరింత వేగంగా కారును పోనిచ్చి రమేశ్‌పైకి దూసుకెళ్లాడు.హోంగార్డును కారుతో కొంత దూరం ఈడ్చుకెళ్లాడు. ఈ ప్రమాదంలో రమేష్‌కు తృటిలో ప్రమాదం తప్పింది .పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని ట్రాఫిక్ ఎస్ఐ ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. పోలీసులపై రోజురోజుకు ఇలాంటి వికృత చర్యలు జరుగుతూనే ఉన్నాయి. ప్రజలకు రక్షణ కల్పించే పోలీసులపైనే ఇలా చేయడం సరైనది కాదని నెటిజన్లు సోషల్ మీడియాలో వారి అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వాహనాల తనిఖీలకు సహకరించాలని పలువురు కోరుతున్నారు. హోంగార్డుని చూసి కూడా అతనిపైకి దూసుకెళ్లడం దారుణమని, కనీసం వారి పట్ల మానవత్వం చూపించరా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## నేడు దోర్నాలలో పార్కింగ్ వేలం

**ధారూరు,నవంబర్ 08, ప్రభాతవార్త :** ఈ నెల 12న జరగబోయే మెథడిస్ట్ క్రిస్టియన్ జాతర కోసం పార్కింగ్ వేలం వేస్తున్నట్లు దోర్నాల పంచాయతి కార్యదర్శి స్వాతి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు దోర్నాల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు 3వేలు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

## పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

**బిఆర్ఎస్ పార్టీ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ టి.చంద్రశేఖర్ రెడ్డి**



**తలకొండపల్లి,నవంబర్ 08, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని తీళిళీ పార్టీ తలకొండపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ టి.చంద్ర శేఖర్ రెడ్డి అన్నారు ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారి సహకారముతో వచ్చినటువంటి చెక్ బుధవారం బాధితుని కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కును పంపిణీ చేశారు గత కొంత కాలం క్రిందట అనారోగ్యముతో ఆసుపత్రి లో చేరి చికిత్స పొందిన గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన దేరంగుల హర్షవర్ధన్( 9) దిలీళినీ కి అప్లై చేయడం జరిగింది ఈరోజు భాధితుని తండ్రి దేరంగుల రమేష్ కి 32500/రూపాయల దిలీళినీ చెక్కును అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తీళిళీ గ్రామ అధ్యక్షుడు ఎదుల రాజు,నరసింహ,బొంబాయి రాజు,వెంకటేష్, గురువయ్య, జీవ, పాండు,గోపాల్,తిరుపతయ్య, కోల అశోక్, కుమార్,తదితరులు పాల్గొన్నారు..

## ఎడింబర్గ్ కాసిల్‌ను సందర్శించిన మంత్రి జూపల్లి



**తలకొండపల్లి,నవంబర్ 08, ప్రభాతవార్త :** స్కాట్లాండ్ లోని ఎడింబర్గ్ కాసిల్‌ను సందర్శించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారు, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి గారు, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, డా.వంశీకృష్ణ, రాజేష్ రెడ్డి, జనంపల్లి అనిరుధ్ రెడ్డి, లక్ష్మీకాంతరావు ఉన్నారు.

## ధారూర్ క్రైస్తవ జాతర ప్రారంభం

**నారాయణఖేడ్, నవంబరు 8 ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లాలో జరిగే మెథోడిస్టు చర్చి ధారూర్ క్రైస్తవ జాతర ఈనెల 12వ తేది నుంచి 17 వరకు జాతర మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారాయణ ఖేడ్ డిఎస్ కె.సంజీవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 102 ధారూర్‌లో జరిగే మహోత్సవాలకు క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర మహోత్సవం విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇండియా లోని అతి పెద్ద మెథోడిస్టు జాతరను హైదరాబాద్, బెంగుళూర్ రీజినల్ కాన్ఫరెన్సెస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మానికి బిషప్ డాక్టరు ఎం.ఎ.డానియేలు స్థానిక బిషప్ (హెచ్ఆర్.సి.), ఆశా డేనియల్ ప్రెసిడెంట్ డీకానెసెస్ కాన్ఫరెన్సు(హెచ్ఆర్‌సీ), బిషప్ ఎస్.ఎల్.కర్‌కరే స్థానిక బిషప్ (బిఆర్.సి), కమల్ కర్కరే డ్రెసిడెంట్ డీకా నెసెస్ (బిఆర్.సి), ముఖ్య ప్రసంగికులు బిషప్ ఎస్.ఎల్.కరెకెరే, బిషప్ డా.ఎం.డానియేలు, బిషప్ డా.ఇ.డి.యేసురత్నంచే దైవసందేశం ప్రసంగించబడును. ఆదివారం ఆరాధన కార్యక్రమం ఉదయం 10.30 గంట లకు జరుపబడును. జాతరకు నారాయణఖేడ్, జహీరాబాద్, బీదర్ డిపోలనుంచి ప్రత్యేకబస్సులు ఉంటాయని ఆయన తెలిపారు.

## ఆలయనిర్మాణ పూజల్లో పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి

**నిజాంపేట్, నవంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నమ్లిమేట్ తండాలో దర్గాభవాని ఆలయ నిర్మాణానికి భూమిపూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి హాజరై పూజల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలకు చేరుకున్న చంద్రశేఖర్‌రెడ్డిని ఆలయ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ పండిత్ నాయక్, నాయకులు ఈశ్వరప్ప, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ వాసు తదితరులు పాల్గొన్నారు.

**వివాహవేడుకల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి...**

మండల పరిధిలోని డోవూర్ గ్రామ నాయకులు, న్యాయవాది సంగన్న సోదరుడి వివాహవేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వేడుకలకు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఈశ్వరప్ప, పండరిరెడ్డి, అంజిరెడ్డి, సిద్ధారెడ్డి, బి. రాజు, అశోక్, శివన్న, అంబదాస్, హన్మగొండ పాల్గొన్నారు.

**మాధవిని పరామర్శించిన చంద్రశేఖర్‌రెడ్డి...**

మండల పరిధిలోని బాచేపల్లి గ్రామానికి చెందిన మాధవి ఆనారోగ్యానికి గురై మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్నట్లు తెలుసుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆలసుపత్రికి చేరుకుని మాధవిని పరామర్శించారు. మాధవికి మెరుగైన వైద్యం అందించాలని చంద్రశేఖర్‌రెడ్డి ఆసుపత్రి డాక్టర్లకు సూచించారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయాలి

**నిజాంపేట్, నవంబరు 8, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనా త్మకతను వెలికితీసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని మండల విద్యాధి కారి శ్రీరాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నిజాంపేట్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుతో కలిసి సైన్స్‌ఫెయిర్ విజయవంతానికి ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీరాములు మాట్లాడుతూ ఈ నెల 21,22,23 తారీఖులలో జిల్లా స్థాయి ఇన్స్పైర్, విద్య, వైజ్ఞానిక ప్రదర్శన కార్యమ్రాలు ఉంటాయని, మండలం నుంచి విద్యార్థులు (బాల శాస్త్రవేత్తలు) అధికసంఖ్యలో పాల్గొ నేలా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సా హించాలన్నారు. కార్యక్రమంలో నిజాంపేట, నాగదా రు, బాచేపల్లి, రామిరెడ్డిపేట జిల్లా పరిషత్ పాఠ శాలల ఉపాధ్యాయు లు శ్రీనివాస్ రాథోడ్, స్వతంత్రం, విజయ్‌కుమార్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెటల్‌కుంటలో ఘనంగా బాలమేళా

**న్యాల్‌కల్, నవంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మెటల్‌కుంటలో శుక్రవారం గ్రామంలోని 3 అంగన్‌వాడి కేంద్రాల చిన్నారు లతో బాలమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారు లకు (3 నుంచి 6 సంవత్సరాల లోపు) ఆట, పాట, సృజనాత్మకత, సంసిద్ధత కార్యక్రమాలు నిర్వహించారు. 6 సంవత్సరాల లోపు చిన్నారులకు 85శాతం మెదడు అభివృద్ధి చెందుతుందని అంగన్‌వాడి టీచర్లు సత్యమ్మ, ఉమా మాణిక్యమ్మ, అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ పాల్గుణ కవితలు అన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మెటల్‌కుంట మాజీ సర్పంచ్ గుండంగారి తిరుపతిరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి పీటర్ రాజు, ఎఫ్ఎస్‌సి అంజమ్మ, సూపర్‌వైజర్లు అనిత కుమారి, రాధమ్మ, సద్గుణ, తులసమ్మ, నాయకులు పి.మాణిక్‌రెడ్డి పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విధానాలపై అవగాహన

**మేడ్చల్ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్**




అవగాహన కల్పిస్తున్న ..మేడ్చల్ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్,పాల్గొన్న సిజిజి అధికారి వినయ్‌కృష్ణ,అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 8, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విధానాలతో 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్సీ విద్యార్థుల ఉపకారవేతనాల ఆన్‌లైన్ నమోదుపై వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు అవగాహన, శిక్షణా కార్యక్రమం జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగింది. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు ఎస్సీ విద్యార్థుల ఉపకారవేతనాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయటానికి అవగాహన కల్పిస్తూ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విద్యార్థులకు అందించే పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ కొరకు భారత ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను అనుసరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విదానంపై ప్రిన్సిపాల్స్‌కు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సిజిజి ప్రతినిధి వినయ్‌కృష్ణ అవగాహన కల్పించారు. ఈ ఉపకారవేతనాలలో కేంద్ర ప్రభుత్వం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం భాగస్వామ్యం ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఫీజు బకాయిలు ఉన్నాయని, డిగ్రీ, ఇంజనీరింగ్ చదివే ఫైనల్ ఇయర్ ఎస్సీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండ వారిని ఇబ్బందులు కల్గించవద్దని, అందువల్ల వారి ప్లేస్‌మెంట్ల విషయంలో చాలా సమస్యలు ఎదుర్కోనవలసి వస్తుందని, వారి స్కాలర్‌షిప్స్ కొంత ఆలస్యమైనా మీ కాలేజీ అకౌంట్లలో జమ అవుతాయన్నారు. ప్రతి కాలేజీలో ఈ ఆన్‌లైన్ ప్రక్రియను నిర్వహించేందుకు బాద్యత గల సిబ్బందిని నోడల్ ఆఫీసర్‌గా నియమించాలని ఆయన సూచించారు. ఎలాంటి తప్పులు దొర్లకుండ జాగ్రత్తగా విద్యార్థులు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఏమైనా పొరపాట్లు జరిగితే నోడల్ ఆఫీసర్లదే బాధ్యత అన్ని స్పష్టం చేశారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో జిల్లాకు సంబంధించిన వివరాలను నమోదు చేయటం జరిగిందన్నారు. కొత్తగా నమోదు చేసుకునే విద్యార్థులు, రెన్యూవల్ ధరఖాస్తులు కూడ ఈ సంవత్సరానికి ఆన్‌లైన్ ద్వారానే పంపాలన్నారు. విద్యార్థులు ఆధార్‌నెంబర్లను బ్యాంక్ ఖాతాతో సీడింగ్ చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు బ్యాంకు అకౌంట్లే కాకుండ పోస్టల్ అకౌంట్లను కూడ సీడింగ్ చేయవచ్చని అన్నారు. ఆ తరువాత ప్రిన్స్‌పాల్స్ సందేహాలను సిజిజి ప్రతినిధితో కలిసి ఆయన నివృత్తి చేశారు.

## ఎలాంటి లోపాలు జరగకుండ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించాలి

**మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా**



మేడ్చల్ జిల్లాలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా,పాల్గొన్న అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 8, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి లోపాలు జరగకుండ జాగ్రత్తగా పకడ్బంధీగ నిర్వహించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని నిజాంపేట్, దుండిగల్ ప్రాంతాలను ఆమె సందర్శించి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను నిర్వహిస్తుందని అన్నారు. వివరాలను సేకరించేటపుడు కుటుంబ యజమానుల వారి వారి ఆధార్,ఓటరు అవసరమైన కార్డులను ఎన్యూమరేటర్లకు చూపించేలా ముందుగానే తెలియజేయాలన్నారు. ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి సర్వేకు సంబంధించిన ప్రొఫార్మాలను పరిశీలించి కుటుంబ సభ్యుల నుంచి వివరాలు ఎలా సేకరిస్తున్నారని ఎన్యుమరేట్లను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి ఇళ్లు ఉండి ఇతర జిల్లాల్లోనూ నివాసం ఉంటున్న వారు స్వచ్ఛందంగ ఎక్కడైన ఒకచోట మాత్రమే వారి వివరాలు నమోదు చేసేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆ తరువాత ఆమె గ్రూపు-3 పరీక్షలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా పరిశీలించారు.

## రైతు ధర్నాను విజయవంతం చేయాలి

**కొల్చారం, నవంబరు 8 ప్రభాతవార్త:** నేడు (శనివారం) మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రమైన కొల్చారంలోని ఎంపిడివో కార్యాలయం వద్ద నిర్వహించే రైతు ధర్నాను విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా కోరారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ ధర్నాకు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావులు రానున్నట్లు తెలిపారు. ధర్నాలో అన్ని గ్రామాల రైతు సోదరులు, తాజా మాజీ ఎంపిపి, తాజా మాజీ జెడ్పిటిసి, తాజా మాజీ సర్పంచులు, తాజా మాజీ ఎంపిటీసీలు, సొసైటీ చైర్మన్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**నర్సాపూర్ నవంబరు 8. ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే ఈనెల 9 నుండి ప్రారంభమవుతున్నందున ఈ సర్వేలో భాగంగా సూపర్‌వైజర్‌లతో పాటు ఎన్యుమరేటర్‌లు ఈ సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో కులగణన చేసే సూపర్‌వైజర్‌లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో మధులత, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, ఎంపివో వైద్య శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను తు.చ. తప్పకుండ పాటించాలని సూచనలు అందించారు.

## ఓటుహక్కు నమోదు తప్పనిసరి

**నాగల్‌గిద్ద, నవంబరు 8, ప్రభాతవార్త:** అర్హత కల్గిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదుచేసుకునేలా బిఎల్ఓలు అవగాహన కల్పించాలని తహసీల్దార్ శివకృష్ణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో బిఎల్ఓలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివకృష్ణ మాట్లాడుతూ రానున్న రెండు రోజులు (9,10 తారీఖులలో) గ్రామాలలో పకడ్బందీగా పోలింగ్‌బూత్ కేంద్రాల వద్ద ప్రత్యేక సమ్మరీ కార్యక్రమం నిర్వహించాలని బిఎల్ఓలకు సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకునేలా బిఎల్‌లో తమవంతు చొరవ తీసుకోవాలని తహసీల్దార్ శివకృష్ణ సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**దుబ్బాక,(అక్బర్‌పేట భూంపల్లి), నవంబరు 8, ప్రభాతవార్త:** అక్బర్‌పేట భూం పల్లి మండల పరిధిలోని నగరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎస్‌సిఎస్ చైర్మన్ షేర్ల కైలాసం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎస్‌సిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రా లను ప్రారంభిస్తూ, రైతులకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. రైతులు దళారులు నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం అందించే మద్దతు ధరకు ధాన్యం అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రవి, పిఎసిఎస్ సిఈఓ మోహన్, బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, నేషనల్ కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు గజబింకర్ అశోక్, నరేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన డిఈఓ వెంకటేశ్వర్లు

**సిర్గాపూర్, నవంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వాసర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. పాఠశాలలోని ఉపాధ్యాయ, విద్యార్థుల హాజరు పట్టికలను, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అందచేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు డిఈఓ పలు సూచనలు చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగు తున్న సమగ్ర కుటుంబ సర్వేను డిఈఓ ప్రత్యేకంగా పరిశీలించారు. సర్వేలో 54 ప్రశ్నల వివరాలు ఇంటి యజమానుల నుండి సేకరించాలని ఎన్యూమరేటర్లకు సూచిస్తూ అందుకు కుటుంబ సభ్యులు తమవంతు సహకరించాలన్నారు. పకడ్బందీగా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.

## కులగణన సర్వేకు అందరూ సహకరించాలి

**కంగ్టి, నవంబరు 8 ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్వహిస్తునన్నకులగణన సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని మండల ప్రత్యేక అధికారి నూతన్ కుమార్ తెలిపారు. శుక్రవారం కంగ్టి మండల పరిధిలోని రాజారాం తండా, జంగిలో ఎంపిడిఓ సత్తయ్యతో కలిసి సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేకు గ్రామస్తులు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ, ఉపాధ్యాయురాలు సరస్వతి, పంచాయతీ కార్యదర్శి పవర్ రాజు, పంచాయతీ కార్మికులు లక్ష్మన్, తండా వాసులు, రవి, గణేష్ తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కును విధిగా నమోదు చేసుకోవాలి

**మనూర్, నవంబరు 8, ప్రభాతవార్త:** అర్హత కల్గిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా బిఎల్ఓలు అవగాహన కల్పించాలని తహసీల్దార్ వెంకటస్వామి సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన మనూర్‌లోని ఇందిరా క్రాంతి పథకం (ఐకెపి) కార్యాలయంలో బిఎల్ఓలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటస్వామి మాట్లాడుతూ రానున్న రెండు రోజులు గ్రామాలలో పకడ్బందీగా పోలింగ్ బూత్ కేంద్రాల వద్ద ప్రత్యేక సమ్మరీ కార్యక్రమం నిర్వహించాలని బిఎల్ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ రామచందర్, శంకర్‌రెడ్డి, ఖాజా మొయినొద్దిన్, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

**కొల్చారం, నవంబరు 8 ప్రభాతవార్త:** కొల్చారం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో గురువారం మృతి చెందిన ఆయిలి లక్ష్మీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బాధిత కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ నిత్యావసర సరుకులను అందజేశారు. సహాయం చేసిన వాల్దాస్ మల్లేష్ గౌడ్‌కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ బిజెపి నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**జోగిపేట, నవంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్మాయిపేట శివారులో డిసిఎం వ్యాను అదుపుతప్పి ఓ వ్యక్తిని ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారంనాడు మధ్యాహ్నం జరిగింది. ఇందుకు సంబంధించచిన వివరాలు ఇలా ఉన్నాయి. అందోలు మండలం నాదులాపూర్ గ్రామానికి చెందిన తలారి కిష్టయ్య(52) 161 జాతీయ రహదారిపై పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో వేగంగా పిట్లం నుంచి కర్నూలు వెళ్తున్న డిసిఎం వ్యాను రోడ్డుమీద పనిచేస్తున్న కిష్టయ్యను ఢీకొట్టడంతో కిష్టయ్య మృతిచెందాడు. దీంతో అతని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు జోగిపేట ఎస్ఐ పాండు తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి

**వెల్దుర్తి, నవంబరు 8 ప్రభాతవార్త:** వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం తూప్రాన్ డిఎస్పి వెంకట్‌రెడ్డి ఆకస్మిగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించారు. ఇటీవల జరిగిన దొంగత నాల విషయాన్ని పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో దొంగతనాలను నియంత్రించడం కోసం సిసి కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలని, దీంతో దొంగలను పట్టుకోవడానికి సులువుగా ఉంటుందన్నారు. అలాగే గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కులగణనకు ఇంటింటి వివరాలు సేకరించాలి

**గుమ్మడిదల, నవంబరు 8 ప్రభాతవార్త:** కుల గణన సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలని మండల ప్రత్యేక అధికారి అఖిలేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమై గుమ్మడిదలలో మండల ప్రత్యేక అధికారి అఖిలేష్ రెడ్డి ఎంపీడీవో ఉమాదేవితో కలిసి ఇంటింటికీ వెళ్లి కుల గణన సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా ప్రతి ఇంటికి ప్రత్యక్షంగా వెళ్లి పూర్తి వివరాలు సేకరించి కుల గణనను విజయవంతం చేసి ప్రభుత్వ ఫలాలు ప్రతి కుటుంబానికి అందే విధంగా చూడాలన్నారు. గ్రామ పరిధిలో అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు కుల గణనకు సంబంధించిన ఆయా అధికారులు భాగంగా వివరాలు సేకరించి భద్రపరచాలని తెలిపారు. అనంతరం గ్రామంలో ప్రతి గుమ్మానికి అంటించిన కుల గణన స్టిక్కర్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రభాకర్, నాయకులు మేకల భిక్షపతి, గ్రామ పంచాయితీ సిబ్బంది కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలి

**పెద్దశంకరంపేట, నవంబరు 8 ప్రభాతవార్త:** పెద్దశంకరంపేట మండల పరిధిలోని 33/11 కేవీ శంకరంపేట, 33/11 కేవీ జంబికుంట సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామ ప్రజలకు నేడు (శనివారం) ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ రెండు సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామల ప్రజలకు విద్యుత్ సరఫరా అంతరాయానికి ప్రజలు సహకరించాలని పెద్దశంకరంపేట విద్యుత్ ఏఈ యాసిన్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు.



పత్తి కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

## ఆరబెట్టిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**తాండూర్,నవంబర్ 8ప్రభాతవార్త**

ఆరబెట్టిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రైతులకు సూచించారు.శుక్రవారం తాండూర్ మున్సిపల్ పరిధిలోని మారుతి ఇండస్ట్రీస్ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.రైతుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలు చేపట్టాలని యాజమాన్యానికి సూచించారు.తేమ శాతం తక్కువగా ఉన్నట్లయితే మద్దతు ధరను చెల్లించడం జరుగుతుందని ఆయన రైతులకు తెలిపారు.రైతులకు టోకెన్లు ఇచ్చి వాటికి అనుగుణంగా పచ్చడి కొనుగోలు చేయాలని చెప్పారు. పత్తిలో 8 శాతం తేమ ఉన్నట్లుయితే 7521 రూపాయల మద్దుతు ధర చెల్లించడం జరుగుతుందని 9 శాతం తేమ ఉంటే రూ.7445 చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు.అనంతరం యాలాల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందరి ్శంచారు.ఆసుపత్రిలో ప్రసవాలు ఎక్కువ జరుగక పోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఓపి,ల్యాబ్‌ను పరిశీలించారు.అదేవిధంగా ఆసుపత్రిలో రూఫ్ లీకేజీ,రన్నింగ్ వాటర్ ఉందా,లైట్స్,ఫ్యాన్‌లు సరిపోను ఫర్నిచర్ ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.నిరుపయోగంగా ఉన్న టాయిలెట్‌లను చూసిన కలెక్టర్ మరమ్మత్తులు చేసి వాడుకలోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్,జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగ పాణి,ఎంపిడిఓ పుష్పలీల,సంభందిత అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో చెమౌరా ఉత్సవాలు

**నర్సాపూర్ నవంబరు 8. ప్రభాతవార్త:** చెమౌరా 2.0 ఉత్సవాలు విద్యార్థులకు ఒక స్ఫూర్తిదాయకంగా నిలిచాయని బివిఆర్ఐటి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్‌దూబే అన్నారు. శుక్రవారం బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో కెమికల్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో చెమౌరా 2.0 ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆనందం, ఆహ్లాదం, విజ్ఞానంతో కూడిన ఈ ఉత్సవాల్లో అత్యధికంగా విద్యార్థులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబె మాట్లాడుతూ ఇలాంటి గేమ్స్ విద్యార్థుల్లో జట్టు భావాన్ని పెంపొందించి ప్రతి ఒక్కరు కలిసిమెలిసి పనిచేసి తమ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకో వడానికి ఉపయోగ పడుతుందన్నారు. అనంతరం కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ భానురాధిక మాట్లాడుతూ ఈ చెమౌరా 2.0 ఉత్సవాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచడానికి దోహదపడతా యని అన్నారు. అంతేగాక ప్రతిభకు పదును పెట్టి నూతన ఆలోచనలకు ప్రోత్సాహం అందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పలు రకాల వినూత్న గేమ్స్ నిర్వహించడంతో పాటు వేడుకలు మరింత ఉత్కంఠ భరితంగా సాగాయి. డెవిల్ ఇన్ ది డిటెయల్స్, పిక్చర్ పర్ఫెక్ట్, మాడల్ మార్వెల్ వంటి పోటీలు నిర్వహించి, వారికి విలువైన బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ మాలిక ఈ కార్యక్రమానికి స్పాన్సర్‌షిప్ అందించిన విర్కో లాబొరేటరీస్‌కు, బివిఆర్ఐటి పరిపాలనాధికారి బాపిరాజుకు, విద్యార్థులందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం విజయవంతమవటానికి కృషిచేసిన విద్యార్థి వాలంటీర్లు, కోఆర్డినేటర్‌లకు అభినందనలు తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఆందోళన

**వెల్దుర్తి, నవంబరు 8 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ప్రాథమిక సహకార వ్యవసాయ సహకారం సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద శుక్రవారం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారు. అధికారులు మ్యాచర్ మిషన్‌తో తేమ శాతం పరిశీలించడంలో తేడాలు వస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఒక రకంగా, రైస్‌మిల్లుల్లో మరో రకంగా తేమశాతం చూపిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక తహశీల్దార్ కృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మిషన్‌లలో తేడాలు సరి చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.

## ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**గుమ్మడిదల, నవంబరు 8 ప్రభాతవార్త:** రైతుల వద్ద నుంచి ప్రతి వడ్ల గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం గుమ్మడిదలలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. సన్నవడ్ల నిర్ధారణ ఎలా చేయాలో సిబ్బందికి ప్రయోగాత్మకంగా చూపించారు. అలాగే వడ్లు తునికి మిల్లుకు పంపించడంలో అలసత్వం ఉండరాదని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు మందుస్తు జాగ్రత్తలను రైతులకు తెలియజేయాలని తెలిపారు. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, ఏఈవోలు, నిఖిత, ప్రణవి, మౌనిక, రైతులు తదితరులు ఉన్నారు.

## రైతుల మేలు కోసమే కొనుగోలు కేంద్రాలు

**వెల్దుర్తి, నవంబర్ 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని హస్తాల్‌పూర్, నెల్లూరు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి కుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ప్రభుత్వం మద్ధతు ధర అందిస్తుందన్నారు.

## సర్వేను పరిశీలించిన డిపిఓ

**చౌటకూరు, నవంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోర్పోలు, సరాప్‌పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే పనులను (ఇండ్లకు స్టిక్కర్లు అంటించడం) శుక్రవారం జిల్లా పంచాయితీ అధికారి సాయిబాబా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎన్యూమరేటర్లతో ప్రత్యేకంగా సమావేశం అయిన డిపిఓ సాయిబాబా పలు సూచనలు చేశారు. ఈ నెల 9వ తారీఖు నుంచి ప్రారంభం కానున్న కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్యూమరేటర్లకు సూచించారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL**
**O.S. No. 666 of 2022**

Between:
**M/s. Prajay Engineers Syndicate Ltd. & Others** ...Plaintiffs
And
**Kunadharaju Peda Sathiraju & Others** ...Defendants

To,
**R3. V.V.S. Venugopala Krishnam Raju,** S/o Soma Raju, Aged about 53 years, Occ: Business, R/o A-24, Madhuranagar, Near Saradhi Studio, Ameerpet, Hyderabad.
**R4. Dasari Mohan Reddy,** S/o Gopala Reddy, Aged about 58 years, Occ: Business, R/o Plot No 66, Maruthinagar, Lothukunta, Secunderabad.
**R5. K. Venkatapathi Raju,** S/o Late K. Buchiranchandra Raju, Aged about 75 years, Occ: Agriculture, R/o 25-69, Sagarupeta Village, Bhimavaram, West Godavari, Andhra Pradesh.

Please take a notice that the above named Petitioner / Plaintiff filed the above said Suit, IAs against you before the Hon'ble II Additional District Judge at Medchalfor Declaration of Title and Recovery of Possession along with a declaration to declare the sale deeds vide Doc. No. 105 of 2014 dated 09-01-2014 and Doc. No. 867 of 2016 dated 22-03-2016 as null and void. The next date of hearing is scheduled on 16-01-2025.
Therefore, you are hereby requested to appear in the above said proceedings either in person or through an advocate on **16-01-2025 - at 10:30 AM** before the above Hon'ble Court. Otherwise the matter will be decided in your absence as per law.

"By Order of the Hon'ble Court"
**Sd/- T. NARASIMHA REDDY**
**Advocate**
H.No. 42-593/2/1, Plot No. 1 Part, Road No. 3, Green Hills Colony, Moula-ali, Hyderabad-500 040
**Ph: 98493 73312**

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన చైర్మన్



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 8, ప్రభాతవార్త:** మున్సిపల్‌లోని పారిశుద్ధ్య కార్మికులు రోజు ఒకచోట స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ ఎన్‌టీపీసీ రోడ్డు నుండి ఘనాపూర్ వరకు గల రోడ్డులో శానిటేషన్ పనులను శుక్రవారం చైర్మన్ పర్యటించి పరిశీలించారు. చెత్తను రోడ్లపై వేయకుండా చెత్తబండిలోనే వేయాలని మున్సిపల్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హత్యాయత్నం చేసిన వ్యక్తి అరెస్ట్

**పరిగి నవంబరు 8 ప్రభాతవార్త :** పరిగి పట్టణంలో కూలీగా పనిచేస్తున్న ఆనం నర్సింలు అనే వ్యక్తి మద్యపానానికి బానిసై మద్యం కొనుగోలుకు డబ్బులు ఇవ్వలేదని, తన చెల్లి భర్త అయిన దొడ్డాలి శ్రీనివాస్ ను కత్తితో చంపడానికి ప్రయత్నించాడని, శ్రీనివాస్ భార్య విజయలక్ష్మి ఫిర్యాదుతో పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ విచారణ జరిపి, ఆనం నర్సింలు అనే వ్యక్తిని అరెస్టు చేసి జైలుకు పంపించామని ప్రకటనలో తెలిపారు.. వివరాల ప్రకారం శ్రీనివాస్ అతని భార్య కర్ణాటక రాష్ట్రం చిత్తనూరు గ్రామానికి చెందిన వారని తెలిపారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థి ఎంపిక



విద్యార్థులు అభినందించిన మేడ్చల్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షులు గోనె హనుమంతరెడ్డి, ప్రిన్సిపల్ జంగారెడ్డి, తదితరులు

**శామీర్‌పేట, నవంబరు 8, ప్రభాతవార్త :** జాతీయస్థాయి ఖోఖో పోటీలకు తూంకుంటలోని విజ్ఞాన్‌భారతి హైస్కూల్ విద్యార్థి మజ్జి సాయికుమార్ (పదవతరగతి) ఎంపికకావటంతో మేడ్చల్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షులు గోనె హనుమంతరెడ్డి, ప్రిన్సిపల్ జంగారెడ్డిలు అభి నందించారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంటలోని విజ్ఞాన్‌భారతి హైస్కూల్‌లో జాతీయ పోటీలకు ఎంపికైన ఆ విద్యార్థిని వారు అభినందించారు. రాష్ట్ర ఖోఖో అసోసిషియేషన్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న రాష్ట్ర స్థాయి అండర్-18 జూనియర్ విభాగంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జట్టు నుంచి ప్రతినిద్యం వహించి ఉత్తమ ప్రతిభచాటిన మజ్జి సాయికుమార్, పదవతరగతి, విద్యార్థి ఈ నెల 25నుంచి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని అలీగర్‌లో జరిగే జాతీయ స్థాయి 43వ జూనియర్ నేషనల్ ఖోఖో చాంపియన్ పోటీలకు ఎంపిక కావటం జరిగిందన్నారు. ఈ విద్యార్థి గత ఏడాది కూడ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను చాటారని వారు అన్నారు. వారితో పాటు ఉపాద్యాయురాలు సంగీత పలువురు ఉపాద్యాయులు ఆ విద్యార్థిని అభినందించారు. వ్యాయామ ఉపాద్యాయులు ప్రశాంత్‌రెడ్డి, రష్మిత, షబానా, రబిత, హేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..విద్యుత్ ఎఇ

**శామీర్‌పేట, నవంబరు 8, ప్రభాతవార్త :** శామీర్‌పేట విద్యుత్ సెక్షన్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని శామీర్‌పేట విద్యుత్ సెక్షన్ ఎఇ రాఘవేందర్‌రావు పేర్కొన్నారు. శామీర్‌పేట విద్యుత్ సెక్షన్ పరిధిలోని దేవరయాంజాల్ సబ్‌స్టేషన్‌లోని కొత్తపేట్ ఫీడర్ పరిధిలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, ఆ తరువాత 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని, విద్యుత్ మరమ్మతు పనుల కారణంగ విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ఐటిఐలో విద్యార్థులకు అప్రెంట్‌షిప్ మేళా..ప్రిన్సిపల్ వి.లలిత

**శామీర్‌పేట, నవంబరు 8, ప్రభాతవార్త :** శామీర్‌పేట పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటిఐ) విద్యార్థులకు ఈ నెల 11న ఉదయం 9.30గంటలకు ఈ ఐటిఐ కళాశాలలో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ వి.లలిత పేర్కొన్నారు. దీనిలో హెచ్‌బిఎల్, బిఇఎల్, ఎన్‌ఎఫ్‌సి, ఫెన్‌సెంటా, పలుకంపెనీలు ఈ మేళాలో పాల్గొంటున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వి.లలిత పేర్కొన్నారు. హాజరు అవుతున్న అభ్యర్థులు ముందుగా అప్రెంట్‌షిప్.ఇండియా.ఓఆర్‌జి.ఇన్ అనే వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ మేళాకు సంబంధించి మరిన్ని వివరాలకు శామీర్‌పేట ఐటిఐ కళాశాలలో సంప్రదించవచ్చు అన్నారు.

## కమిటిహాల్ నిర్మాణానికి రూ. 50 వేలువిరాళం

**కడ్తాల్,నవంబరు 8 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణుల కుల సంఘం కమిటి హాల్ నిర్మాణం కోసం కడ్తాల్ మండల వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్ నాయీబ్రాహ్మణుల కుల పెద్దలకు రూ. 50 వేలు విరాళంగా అందజేసిన మాజీ వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, కమిటి హాల్‌కు సహకరించిన వైస్ ఎంపిపి ఆనంద్ కుల పెద్దలు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కానుగుల అంజయ్య, కానుగుల రాజు, కానుగుల వెంకటేష్, లక్ష్మణ్, శ్రీను, శివ,ధోని, గోపాల్ పాల్గొన్నారు

# పిఆర్సీ అమలులో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం



మాట్లాడుతున్న ఎస్టియూటిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సందానంద్‌గౌడ్

-ఎస్టియూటిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సందానంద్‌గౌడ్

**ఆమనగల్లు, నవంబరు 08, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులకు న్యాయపరంగా రావలసిన రెండో పీఆర్సీ అమలులో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పోయిందని, పీఆర్సి అమలులో తెలంగాణ సర్కారు నిర్లక్ష్యం వహిస్తుందని ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందంగౌడ్ అన్నారు. గత సంవత్సరం జూలైమాసం నుండి పీఆర్సీ అమలుకు నోచుకోవడంలేదని, ఉపాధ్యాయులు పీఆర్సీ కోసం సుదీర్ఘకాలంగా వేచి చూడవలసి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆమనగల్లు పట్టణంలోని సంఘ భవనంలో శుక్రవారం స్థానిక ఎస్టీయూటీఎఫ్ అధ్యక్షుడు కసిరెడ్డి అశోక్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశం జరిగింది. సమావేశానికి వివిధ ప్రాంతాలకు చెందిన ఎస్టియూటిఎస్ సంఘప్రతినిధులు, స్థానిక ప్రతినిధులు హాజరైనారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీయూటీఎస్ ఏడు దశాబ్దాలుగా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతూ ఎన్నో సమస్యలకు పరిష్కారించిందన్నారు. విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కారం కోసం ఎస్టీయూటీఎస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి వాటి పరిష్కార మార్గాల అన్వేషణలో నిరంతరం పోరాడుతూనే ఉంటుందన్నారు. 317 జీవో బాధిత ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా గుర్తించి వారి సొంత జిల్లాలకు కేటాయించి వెంటనే బదిలీలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేసి వెంటనే అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యం అందేలా ఆరోగ్యకార్డులు మంజూరు చేయాలని సదనందంగౌడ్ కోరారు.

ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరంటు సరఫరా చేయడాన్ని ఎస్టీయూటీఎస్ స్వాగతిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యతనివ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సదయ్య, రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పోల్‌రెడ్డి, రవి,రామసుబ్బారావు, భూపాల్, కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి, పరమేశ్వర్, ప్రవీణ్‌కుమార్, పాండు, సుధాకర్, బాలనర్సింహ్మలు, జిల్లెల సుదర్శన్‌రెడ్డి, ఇఫ్తాకర్, కసిరెడ్డి అశోక్‌రెడ్డి, నవీన్‌కుమార్, సుర్వి విఘ్నేశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీడు భూములుగా మారిన పంట పొలాలు

**మర్పల్లి, నవంబరు 8 ప్రభాతవార్త :** రియల్‌ఎస్టేట్ వ్యాపారం రోజు రోజుకు పెరిగిపోవడంతో గ్రామీణప్రాంతాల్లో భూములు అమ్ముడు పోవడంతో నాడు పచ్చని పంటతో కళకళలాడిన పంట పొలాలు నేడు బీడు భూములుగా మారాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం నగరం నుండి గ్రామీణ ప్రాంతాలవరకు పాకడంతో భూముల ధరలు చుక్కలను తాకాయి. భూముల ధరలు పెరిగి పోవడంతో అవసరమున్నరైతులు భూములను అమ్ముకోవడం, డబ్బులున్న నాయకులు, వ్యాపారవేత్తలు, పోటీపడి భూములను కొనడంతో భూములకు డిమాండ్ పెరిగి పోయింది.

గ్రామాల్లో నిజమైన రైతు గుంట భూమి కొనలేడు రైతులకు భూములు దూరమవ్వడంతో రైతులు కూలీలుగా మారుతున్నారు. ధనికులు భూములు కొనివాటికి కంచలు వేసి వదిలేయడంతో మర్పల్లి, మొమిన్‌పేట్, పలు మండలాల్లో 25 శాతం భూములు బీడు భూములుగా మారాయి. రోజు రోజుకు పంట దిగుబడి తగ్గిపోవడంతో పాటు, రైతులు వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. పుడమి తల్లిని నమ్ముకొని వ్యవసాయం చేస్తు పదిమందికి పెట్టె రైతుల నుండి భూములు ధనికులు వ్యాపారవేత్తల చేతుల్లోకి వెళ్లడంతో వ్యవసాయం తగ్గిపోయి పంట దిగుబడి తగ్గిపోవడంతో ముందు ముందు



మర్పల్లి గ్రామీణ ప్రాంతంలో బీడు భూములుగా మారిన పొలం

బువ్వదొరకని దుస్థితి ఏర్పడుతుందని పలువురు అంటున్నారు. వ్యవసాయ రంగాన్ని నమ్ముకొని అప్పుల్లో కూరుకుపోయిన రైతులు అవసరాలకోసం భూములు అమ్ముకొంటున్నారు. రియల్‌ఎస్టేట్‌వ్యాపారులు భూములు కొని తిరిగి అధిక ధరలకు అమ్మడంతో సామాన్యుడు ఇక భూమి కొనలేనిస్థితి మరి.

# మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.ఎస్.నటరాజన్ రాజీనామా

అజ్ఞాతంలోకి ఎం.ఎస్.నటరాజన్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 08) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎం.ఎస్.నటరాజన్ తన మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్నకు లిఖితపూర్వకంగారాజీనామా లేఖను అందజేశారు. అదేవిధంగా జిల్లాకలెక్టర్, సీడీఎంఏ, అదనపు కలెక్టర్‌లకు ఆయన రాజీ నామా ప్రతులను పంపించినట్లు మీడియాకు ప్రకటించారు. పట్టణంలోని 16వ వార్డుకౌన్సిలర్‌గా గెలు పొందిన ఎం.ఎస్.నటరాజన్ పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు.

అయితే అకస్మాత్తుగా తన పదవికి రాజీనామా చేసి నట్లు మీడియాకు ప్రకటించి దానికి సంబంధించిన ప్రత్యేక కారణాలను వివరించలేదు. 1988 సంవత్సరం నుండి రాజకీయాల్లో కొన సాగుతున్న నటరాజన్ యాభై ఏళ్ల వయసులో మొదటి సారిగా క్రిస్టియన్ కాలనీ ప్రజలు తనకు



మున్సిపల్ కమిషనర్‌కు రాజీనామా లేఖను అందజేస్తున్న నటరాజన్

కౌన్సిలర్‌గా పట్టం కట్టారని, మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆశీస్సులతో మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని పొందినట్లు పేర్కొన్నారు. తనను ఆదరించి, అభిమానించిన క్రిస్టియన్ కాలనీ ప్రజలకు, నాయకులకు, పార్టీ కార్యకర్తలకు ధన్య వాదాలు అంటూ పేర్కొన్నారు. సొంత కారణాల చేత తన పదవికి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. బాధ్యత గల బీఆర్ఎస్ కార్యకర్తగా పార్టీలో కొనసాగుతానని ఈ సందర్భంగా పేర్కొన్నారు..

ఆయన ఫోన్ కూడ స్విచ్ ఆఫ్ రావడంతో అటు పార్టీ వర్గాలు, కార్యకర్తలు, అభిమానులు అసంతృప్తికి లోనయ్యారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం 16వ వార్డులో ఓ రోడ్డు ప్రారంభోత్సవానికి సంబంధించి పార్టీకి చెందిన నాయకుడిని ఆహ్వానించలేదని, కార్యక్రమం వద్దకు వచ్చిన సదరు నాయకుడు ఇష్టారీతిలో మున్సిపల్ వైస్ చైర్మన్‌పై నోరు పారేసుకున్నారని, అదేకాకుండా చైర్మన్ పట్ల కూడా దురుసుగా మాట్లాడాడని, దీనిపై మనస్తాపం చెందిన నటరాజన్ తన పదవికి రాజీనామా చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. సదరు నాయకుడి నిర్వాకం వల్లే తీవ్ర మనస్తాపానికి నటరాజ్ గురయ్యారని ఆయన అభిమానులు చెబుతున్నారు.

# కేసుల సత్వర పరిష్కారానికి సహకరించాలి

## హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే

**షాద్‌నగర్, ప్రభాతవార్త,నవంబరు 08 :** కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు, కక్షిదారులు సహకరించుకోవాలని హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన 16వ అదనపు జిల్లా న్యాయస్థానాన్ని చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. రంగారెడ్డి జిల్లా అదనపు న్యాయమూర్తి రత్న పద్మావతి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన 16వ అదనపు జిల్లా న్యాయస్థానాన్ని షాద్‌నగంకోర్టు సముదాయ ప్రాంగణంలో ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి స్థానిక న్యాయమూర్తులు సి.హెచ్.రాజ్యలక్ష్మీ, ధీరజ్ కుమార్, షాద్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్, స్థానిక సీనియర్ న్యాయవాదులు తదితరులు హాజరయ్యారు. వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం హైకోర్టు చీఫ్ జస్టిక్ అలోక్ అరాథే మాట్లాడుతూ నూతన కోర్టుల ఏర్పాటు వల్ల న్యాయవాదులకు, కక్షిదారులకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. పరస్పర సహకారంతో కేసుల పరిష్కారానికి సత్వరంగా కృషి చేయాలని సూచించారు. 16వ అదనపు జిల్లా న్యాయస్థానం ఏర్పాటుతో మొత్తం పది మండలాలు ఈ కోర్టు పరిధిలో ఉంటాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్, నందిగామ, కొత్తూరు, కేశంపేట, కొందుర్గు, జిల్లేడ్- చౌదరిగూడలతో పాటు ఆమన్‌గల్, తలకొండపల్లి, కడ్తాల్, మాడ్గుల మండలాల ప్రజలకు ఈ కోర్టు



16వ జిల్లా అదనపు న్యాయస్థానం ప్రారంభోత్సవ దృశ్యం

ద్వారా న్యాయసేవలు అందుతాయని బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. రాజశేఖర రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జగన్మోహన్‌రెడ్డి, కొట్టె గంగాధర్, కరీం, కంచి రాజగోపాల్, నారాయణ రెడ్డి, శివరాములు గౌడ్, సబియా సుల్తానా, చెంది మహేందర్ రెడ్డి, పాతపల్లి కృష్ణారెడ్డి, రజాక్ హుస్సేన్, మనోహర్ రెడ్డి, శ్వేత పాల్గొన్నారు.

# దేశాన్ని ముందుకు నడిపే ముఖ్యమైన సలహాదారులు ఐఏఎస్‌లే..

కేజిరెడ్డి, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆండ్ టెక్నాలజీలో యూపిఎస్‌సి. మాస్టర్ క్లాస్ 21 సెంచరీ ఐఎస్ అకాడమీ

**మొయినాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త :** కేజిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆండ్ టెక్నాల జీలో శుక్రవారం 21 సెంచరీ ఐఎస్ అకాడమీ యూపిఎస్ మాస్టర్ క్లాస్ పేరుతో సెమినార్, నిర్వహించారు, సెమినార్‌కు మూడ ఎవంద మంది విద్యార్దులు హజరయ్యారు, ఈ కార్యాక్రమానికి 21వ సెంచరీ ఐఎస్ అకాడమీ వ్యవస్థాపకుడు చైర్మెన్ పి.కృష్ణప్రసాద్ హజరయ్యారు, విద్యార్దుల ను ఉద్దేశించి క్రిష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్దులతో మాట్లాడు తూ దేశంలో ఐఎస్ అనేది కేవలం బ్రతుకుదెరువు కోసం చేసే ఉద్యోగం కాదని, ఐఎస్ అంటే దేశంపై భక్తి, ఈ దేశం కోసం ప్రధానమంత్రి కూడ ముఖ్య మైన నిర్ణయాలు తీసుకోనేటప్పుడు ఐఎస్‌ల సలహాలు సూచనలు పాటిస్తారన్నారు.

ఈ దేశ అభివృద్ధి కి ప్రధానంగా ప్రణాళికలు చేసేది ఓ ఐఎస్‌లు అన్నారు, చదువుకోవడం ఉద్యోగం సంపాధించడం ఎవరి కుటుంబం వరకువారు సంతోషంగా ఉంటే సరిపోదని, ఈ దేశ అభివృద్ధి కొసం నీవు చదివిన చదువుకు అర్దం ఉండాలంటే ఉన్నతమైన బాధ్యత ఐఎస్‌లు కావాలని పిలుపునిచ్చారు, సివిల్ సర్వెంట్ కు గల ప్రత్యేక అధికారాన్ని ప్రస్తావిస్తు సివిల్ సర్వీస్‌లో సంపాదించడానికి ఏకాగ్రత ముఖ్యమని కష్టపడితే ఐఎస్‌లు కాలేమని, కేవలం ఏకాగ్రతతో చదివితేమాత్రమేఅనుకున్న లక్ష్యానికి చేరుతామని తెలిపారు, ఐఎస్ అభ్యర్దులు దేశభక్తి భావనతో పని చేయాలని దేశాన్ని ముందుకు నడిపేందుకు కృషి చేయాలన్నారు, సివిల్ సర్వీస్‌కు అసక్తికలిగి నవారు, క్రమం తప్పకుండా ప్రయత్నమ చేస్తే అదే విజయానికి మార్గమని విద్యార్దులకు మంచి ప్రేరణ సందేశాన్నిచ్చారు. 21వ సెంచరీ ఐఎస్ అకాడమీ హైద్రాబాద్‌తో చేరి మొదటి ప్రయత్నంలో ఐఎస్ సాధించడండని అన్నారు. డాక్టర్ భవాని శంకర్ చీఫ్ మెంటర్ 21వ సెంచరీ ఐఎస్ అకాడమీ మాట్లాడుతూ పరీక్షలో విజయం సాధించడానికి ముఖ్యమైన వ్యూహాలను, వివరించారు, ఎపిఎస్‌కి సన్నదం అవడం లోతెన ఆలోచన మరియు సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొంది స్తుందని చెప్పి, భారతదేశాన్ని ప్రపంచ స్థాయిలో ముందుకు తీసెకెళ్లే సివిల్ సర్వెట్లను తయారు చేయడమే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళశాలప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సత్య నారాయణ రెడ్డి, ట్రైనింగ్ ఆండ్ ప్లేస్‌మెంట్ హేడ్‌డా. డ్యాని యేల్ ప్రభాకర్, వింగ్స్ మీడియా జి.5డైరెక్టర్ గిరి ప్రకాష్, విద్యార్దులు పాల్గోన్నారు,

## కోకోక్రీడలో రాష్ట్రస్థాయికి గురుకుల విద్యార్థిని ఎంపిక

**కేశంపేట నవంబర్ 8 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామానికి చెందిన బైండ్ల రమేష్ సంతోష దంపతుల కూతురు అక్షయ ఖోఖో క్రీడలలో రాష్ట్రస్థాయిలో ఆడేందుకు ఎంపికైనట్లు జయంతి తెలిపారు .హైదరాబాద్ ఫలక్ నామ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న అక్షయ. హైదరాబాద్ లోని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో (శిబిసి) నిర్వహించిన ఖోఖో క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అక్షయ రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు గురువారం ఫలక్ నామ ప్రిన్సిపాల్ జయంతి, పీఈటి ఉపాధ్యాయురాలు మంజులలు తెలిపారు. అక్షయ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం పట్ల ఆపాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, లేమామిడి గ్రామ ప్రజలు అక్షయను అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని గ్రామస్తులు అక్షయను అభినందించారు.

## కొన్ని ప్రాంతాల్లో నేడు విద్యుత్ అంతరాయం

**కొడంగల్ రూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త** విద్యుత్ వినియోగదారులకు గమనిక శనివారం కొడంగల్ పట్టణంలోని కార్గిల్ కాలనీలో లైన్ షిఫ్టింగ్ పనుల కారణంగా కొడంగల్ పట్టణం, పర్సాపూర్, కొండారెడ్డిపల్లి, గుండ్లకుంట, పాత కొడంగల్, పలుగురాళ్ల తండా, మిషన్ బగీరథ తదితర ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడును. కావున వినియోగదారులు సహకరించాలని కొడంగల్ ఏడీఈ శ్రీ మహిపాల్ కోరారు.

## క్రషర్ మిషన్‌కు అనుమతులు ఇవ్వద్దు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబరు 08,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పద్మారం గ్రామశివారులో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్న క్రషర్ మిషన్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వరాదని మండలంలోని వీరన్నపేట గ్రామస్తులు తహసీల్దారుకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. సర్వే నెంబర్ 185లో క్రషర్ మిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు వారు పెర్కొన్నారు. క్రషర్ మిషన్ ఏర్పాటు చేస్తే చుట్టు పక్కల గల వ్యవసాయ సాయ పొలాలో వాయు కాలుష్య ఏర్పడి పంటలు నాషనం అవుతాయని తెలిపారు. అధికారులుస్పందించి క్రషర్ మిషన్ ఏర్పాటును ఆపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్, యాదగిరి, గౌస్, సుధాకర్, శేఖర్, అంజి . కృష్ణ తదితరులు ఉన్నారు.

## సర్వేను పరిశీలించిన ప్రత్యేక అధికారి



వనం పల్లిలో సర్వేను సరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి వెంక్యానాయక్

**జిల్లెడు చౌదరిగూడ, నవంబరు 08,(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతీష్టాత్మకంగ చేపట్టిన కుల గణన సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం మండల ప్రత్యేక అధికారి వెంక్యానాయక్ పరిశీలించారు. మండలంలోని వనంపల్లి గ్రామంలోఇన్యూమానేటర్‌లు గ్రామంలో ఇంటింటికి స్టిక్కర్ర్లు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి గ్రామంలో చేస్తున్న సర్వే వివరాలను తెలుసుకున్నారు. ప్రతి ఇంటిని సర్వే తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఏవైన సందేహాలు ఉంటే ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన పెర్కోన్నారు. ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, ఎంపిఓ హన్మంత్‌రెడ్డి ఉన్నారు.

## రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

ఎడిఓ ఆదిలక్ష్మి



**ఆమనగల్లు,నవంబర్08, ప్రభాతవార్త:** రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సాగులో అవలంభించవలసిన పద్ధతులు, సలహాలు, సూచనలు నిరంతరం వ్యవసాయాధికారులు అందిస్తున్నట్లు ఆమనగల్లు డివిజన్ సహాయ వ్యవసాయాధికారిణి డి. ఆదిలక్ష్మి తెలిపారు. రైతులు సాగులో ఎదుర్కొంటున్న సంకోచాలను నివృత్తి చేసుకుని వ్యవసాయాధికారుల సూచనలతో అధిక దిగుబడులు పొందాలని ఆమె సూచించారు. శుక్రవారం ఆమనగల్లు మండల పరిధిలోని పోలెపల్లి గ్రామానికి చెందిన శ్రీ అభిషేక్ కాటన్ మిల్లు శుక్రవారం స్థానిక ఏఓ శ్రీనివాస్‌గౌడ్, సీసీఐ లక్ష్మణరావుతో కలిసి ఏడీఓ సందర్శించి పత్తి కొనుగోలు విధానాన్ని పరిశీలించారు. మిల్లు నిర్వహకులతో మాట్లాడి పత్తి కొనుగోలులో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లుకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. తూకాలలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలను ఎప్పటికప్పుడూ సరి చూసుకోవాలన్నారు. అలాగే పత్తిరైతులు 8-12 తేమశాతం మధ్య ఉండే పత్తిని మాత్రమే మిల్లులో అమ్ముకోవడానికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మిల్లునిర్వహకులు, రైతులు ఉన్నారు.

## రైతులకు ఇబ్బందులుకల్గకుండా ధాన్యం సేకరించాలి



కొనుగోలు కేంద్రంలో ధాన్యం తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

**ఘట్‌కేసర్, నవంబరు 8, ప్రభాతవార్త:** రైతులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలుచేయాలని రాష్ట్ర విజిలెన్స్ ఎస్పీ శశిధర్‌రాజు తెలి పారు. ఘట్‌కేసర్‌మున్సిపాలిటీపరిధిలోని మాదారం, ఎదులా బాదలలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రాష్ట్ర విజిలెన్స్ బృందం తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేం ద్రాల్లో రికార్డు లను తనిఖీ చేసి ధాన్యం తూకాన్ని పరిశీలించారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుంగా అన్ని వసతులు కల్పించాలని, ధాన్యం సేకరణలో పారదర్శకత పాటించి సకాలంలో బిల్లులు వచ్చేలా చూడాలని సిబ్బందికి సూచిం చారు. విజిలెన్స్ ఎస్పీ శశిధర్‌రాజు, డిఎం సుగుణబాయి, డిసిఓ వెంకట్‌రెడ్డిలు ధాన్యం తనిఖీచేసిసేకరణ తీరును పరిశీలించారు. ఘట్‌కేసర్ ఏఈఓ జగదీష్, కేంద్రాల ఇంచార్జ్‌లుచెన్నయ్య, ప్రవీణ్ ఉన్నారు.

## కుటుంబ సర్వేను పరిశీలించిన మండల అధికారి



**దోమ,నవంబరు 8 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రత్యేక అమలు చేస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటిసర్వేను సక్రమంగా సర్వే చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అదికారి మహేశ్‌బాబు అన్నారు. శుక్రవారం నాడు దోమ మండలపరిధిలోని కేసులమ్మతాండా, మైలారం, గొడుగోనిపల్లి గ్రామాలలోప్రాథమిక పాఠశాల ఉద్యాయులు, పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సర్వేను పరిశీలించారు. ఈసందర్భముగ ఆయన మాట్లాడుతూ సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయంతో పాటు కులగణన, ఇండ్ల పరిశీలన చేసి, ఇండ్లను గుర్తించి ఇండ్లకు స్టిక్కర్ వేయాలని తెలిపారు. ఎన్యురేటర్‌గా 94 మంది ఉపాధ్యాయులతో 36 గ్రామ పంచాయతీల్లో 11659 ఇండ్లకు స్టిక్కర్‌లు వేసిఇండ్ల వివరాలు సేకరించడము జరిగిందని అన్నారు.. ముందుగా మండలములోని గూడూర్, కేసులమ్మ తాండాలోని పాఠశాలలను పరిశీలించారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజనంను, విద్యార్థుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో యంపివో సోమలింగం, ఉపాద్యాయులు, అంగన్‌వాడిసిబ్బంది, పాల్గోన్నారు.